

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

సోమవారం 9-6-2025 పేజీలు: 14




# కమిషనరేట్‌లో గందరగోళం?

- కమిషనరేట్‌లో వింత సంస్కృతి..!
- ఆరోపణలు ఉన్న అధికారులకే మళ్ళీ పోస్టింగులు
- జనరల్ చేసి ఆరోపణలు ఉన్న సిబ్బందికే ఎస్బీ విధులు!!
- సదరు అధికారులకు రాజకీయ నేతల అండదండలు..!
- సీపీపై నేతల ఒత్తిడి ?
- ఆరోపణలు ఎదుర్కొన్న అధికారికే అందలం
- సీపీ నిర్ణయంపై సర్వత్ర విమర్శలు..?
- నిజాయితీపరులకు పోస్టింగులు ఇవ్వాలని పలువురు డిమాండ్

(మేజర్ న్యూస్, క్రైం బ్యూరో)

రీ ఎంట్రీ ఇది ఆటలోని మాట కాదు పోలీస్ విభాగంలోని స్పెషల్ బ్రాంచ్‌లో కొంత మంది ఉద్యోగుల విధుల పై తలెత్తిన వివాదం.



ఈ విధంగా పలుకుబడితో స్పెషల్ బ్రాంచ్‌లోనే తిష్టవేసి కూర్చున్న కొంత సిబ్బంది తీరు తో మిగతా పోలీస్ అధికారుల అసంతృప్తి ఇది. ఈ విధంగా పోలీస్ వర్గాల్లో ఇప్పుడు స్పెషల్ బ్రాంచ్‌లో రీ ఎంట్రీ హాట్ టాపిక్ అయ్యింది. కొందరు తమకు గల పలుకుబడితో ఎస్బీలోకి ఎంటర్ అవుతున్నారు. ఇలా చాలామంది ఈ విభాగంలో చేరి విధులు నిర్వహిస్తున్నారు. ఆరోపణలు ఎదుర్కొన్నా అధికారులకు కూడా అక్కడే పోస్టింగ్ ఇస్తున్నారు. విశాఖ కమిషనరేట్ పరిధిలో స్పెషల్ బ్రాంచ్‌లో పనిచేస్తున్న వారిలో కొంత మంది దాదాపు సంవత్సరాలకు పైగా వివిధ హోదాల్లో తిష్టవేసుకుని ఉన్నారు. ఇందులో కొంత మంది పై ఆరోపణలు రావడంతో చర్యలకు గురై కొన్ని రోజుల పాటు ఈ విభాగం నుంచి బయటికి వెళ్లినా తిరిగి ఈ బ్రాంచ్‌లోకి చేరి విధులు నిర్వహిస్తున్నారని పోలీస్ వర్గాల్లోనే విమర్శలు ఉన్నాయి. రీ ఎంట్రీ ఇచ్చి, సంవత్సరాల నుంచి ఈ విభాగంలోనే ఎక్కువగా పనిచేస్తున్నారని తోటి పోలీసులే ఆరోపిస్తున్నారు. కీలకమైన స్పెషల్ బ్రాంచ్‌లో పనిచేయడాని అధికారులు, సిబ్బంది కొన్నాళ్ల కిందటి వరకు ప్రతిష్టాత్మకంగా భావించేవారు. (తరువాయి 2వ పేజీలో)

### అశ్రు నయనాలతో పల్లా సింహాచలం

# అంతిమ వీడ్కోలు



- ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు
- వేలాదిగా తరలివచ్చిన నాయకులు, అభిమానులు

**విశాఖపట్నం, రీజనల్ బ్యూరో చీఫ్:** ప్రముఖ కార్మిక నేత, మాజీ ఎమ్మెల్యే పల్లా సింహాచలం అంతిమయాత్ర అభిమానులు, నాయకుల అశ్రు నయనాలతో సాగింది. అంతకుముందు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు నివాసం వద్ద ప్రజల సందర్శనార్థం సింహాచలం భౌతికకాయాన్ని ఉంచారు. ఈ సందర్భంగా వేలాదిమంది నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పల్లా సింహాచలం పార్థీవ దేహానికి నివాళులు అర్పించారు.పల్లా సింహాచలం గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న సంగతి తెలిసిందే. ఆయన శనివారం తుది శ్వాస విడిచారు. సింహాచలం భౌతికకాయం వద్ద నివాళులు అర్పించిన వారిలో శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, (తరువాయి 2వ పేజీలో)

### గంగవలసలో విషాదం.. చెరువులో స్నానానికి దిగి

# ముగ్గురు విద్యార్థులు మృతి



- రెండు గ్రామాల్లో విషాదఛాయలు
- తల్లిదండ్రుల్లో తీవ్ర గర్భశోకం

**డుంబ్రిగుడ,జూన్ 08,మేజర్ న్యూస్:** అల్లూరి జిల్లా గంగవలసలో తీవ్ర విషాదకరమైన సంఘటన చోటుచేసుకుంది. సరదాగా స్నానం కి వెళ్లి చెరువు లోకి దిగిన ముగ్గురు విద్యార్థులు గల్లంతైయ్యారు.పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. గుంటసీమ పంచాయతీ కేంద్రానికి అనుకొని ఉన్న గంగవలసకు చెందిన కొర్ర సుశాంత్( 14), పోతంగి పంచాయతీ బిల్లపుట్టు గ్రామానికి చెందిన గుంట బానుతేజ (14), గుంట సాయి కిరణ్(14) ముగ్గురు కలిసి ఉదయం సరదాగా స్నానం చేయడానికి అని సమీపంలో గల చెరువుకు వెళ్లి దిగారు. చెరువు లోతుగా ఉండడంతో పాటు బంకమట్టి ఉబీ ఉండడంతో బయటికి రాలేక ఊబిలో కూరుకుపోయి మృతి చెందినట్లు తెలిపారు.దీనితో ఒకేసారి (తరువాయి 2వ పేజీలో)

### కేజీహెచ్ సూపరింటెండెంట్‌గా

# డాక్టర్ ఐ.వాణి



**విశాఖపట్నం, జూన్ 8, మేజర్ న్యూస్ :** కేజీహెచ్ సూపరింటెండెంట్‌గా ప్రముఖ గైనకలెజిస్ట్ వైద్యురాలు ఐ. వాణిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆది వారం ఉత్తర్వులు జారీ చేసింది. వైద్య రంగంలో 33 మూడేళ్ళ అనుభవం ఉన్న గైనకలెజిస్ట్ డాక్టర్ వాణిని కేజీహెచ్ పరి పాలన బాధ్యతలు అప్పగిం చింది.ప్రస్తుతం సూపర్డెంట్ విధులు నిర్వహిస్తున్న డాక్టరు శివనంద్ ఆర్థోను ఎఫ్ఏసికి (తరువాయి 2వ పేజీలో)

# అస్త్రం యాప్‌ను ప్రారంభించిన హోంమంత్రి అనిత

- ప్రజలందరూ ఈ యాప్ డౌన్‌లోడ్ చేసుకుంటే ఎంతో ఉపయోగం
- రద్దీగా ఉండే ప్రాంతాలను తెలుసుకొని వేరే మార్గాల ద్వారా వెళ్లొచ్చు

(మేజర్ న్యూస్, విశాఖ బ్యూరో)

విశాఖ అభివృద్ధితోపాటు జనాభా కూడా పెరుగుతూ ఉందని దీంతో ఎక్కడకక్కడ ట్రాఫిక్ రద్దీ కనిపిస్తూ ఉందని (తరువాయి 2వ పేజీలో)




# విశాఖ రైల్వే స్టేషన్‌లో ఆపరేషన్ గంజా స్పెషల్ డ్రైవ్



- రైల్వే స్టేషన్లో గంజాయి వ్యతిరేక ప్రత్యేక తనిఖీలు
- డీఎస్పీ ఆధ్వర్యంలో అధికారులతో సంయుక్త ఆపరేషన్!

(మేజర్ న్యూస్, క్రైం బ్యూరో)

ఏపీ రైల్వే పోలీస్ డిజి ఆదేశాల మేరకు, రైల్వే డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ పర్యవేక్షణలో మరియు విజయవాడ రైల్వే పోలీస్ సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం (తరువాయి 2వ పేజీలో)

# కమిషనరేట్‌లో గందరగోళం?

(మొదటి పేజీ తరువాయి)

కానీ గత కొన్ని సంవత్సరాలుగా స్పెషల్ బ్రాంచ్ ప్రతిష్ట మసకబారుతుందని అభిప్రాయం అందరిలో వ్యక్తం అవుతుంది. అవినీతిపై నిఘా పెట్టాల్సిన స్పెషల్ బ్రాంచ్ ఆరోపణలకు నిలయంగా మారుతుందని విమర్శలు వస్తున్నాయి. విదేశీ పౌరసత్వం కలిగిన ఒక ఎన్ఆర్ఐ కుటుంబం ఇటీవల నగరానికి రాగా తాత్కాలిక వీసా కోసం స్పెషల్ బ్రాంచ్ అధికారి వారు వద్ద డబ్బులు డిమాండ్ చేసినట్లు ఎంబసీ ద్వారా సిపికి ఈ మెయిల్ లో ఫిర్యాదు అందినట్లు ప్రచారం జరుగుతుంది ఇందులో నిజమెంతో తెలియదు!! అయితే స్పెషల్ బ్రాంచిలో పనిచేస్తున్న ముగ్గురి సీఐలను నాలుగు రోజుల క్రితం సిపి అంతర్గతంగా బదిలీ చేసినట్లు సమాచారం!! ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారికి స్పెషల్ బ్రాంచీలోనే కీలకమైన బాధ్యతలు అప్పగించారనే ప్రచారం జరుగుతుంది. దీంతో స్పెషల్ బ్రాంచ్ లో గందరగోళం ఏర్పడింది. గత సీపీ హయాంలో జనరల్ చేసిన వాళ్లగా గుర్తింపు ఉండి.. పనిష్మెంట్ మీద ఎఆర్ లో పెట్టిన సిబ్బంది ప్రస్తుతం జనరల్ చేసిన ప్రతి సిబ్బంది ప్రస్తుతం ఎస్బి లో విధులు నిర్వహిస్తుండడం తెలిసిందే.నిజాయితీగా పనిచేసిన వాళ్లకి బదిలీ చేసి జనరల్ చేసిన వాళ్ళకి ఎస్బీలో పోస్టింగ్ ఇవ్వడంపై నేడు విమర్శలు వేదికగా కమిషనరేట్ అయిందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. స్టేషన్ సీఐ ల దగ్గర గతంలో జనరల్ విధులు చేసి ఇప్పుడు మళ్లీ అదే స్టేషన్ పరిధిలో ఎస్బి విధులు నిర్వహిస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. అవినీతి జరిగిన,ఏదైనా తప్పు జరిగిన ఉన్నతాధికారులకు తెలియకుండా సిబ్బంది మేనేజ్ చేస్తున్నట్లు కొందరు ఆరోపిస్తున్నారు. పాస్ పోర్ట్ వేరఫికేషన్ లో భారీ అవినీతి పాల్పడిన కమిషనరేట్ అధికారి పై ఎందుకు అంత ప్రేమ అర్థం కావడం లేదని కొందరు పోలీసులే బహిరంగంగా వ్యాఖ్యానిస్తున్నట్లు సమాచారం!! అయితే ఆరోపణలు ఎదుర్కొంటున్న సదరు అధికారి కి పుష్కలంగా మంత్రి అండదండలు ఉన్నాయని, పెద్ద అధికారికి నేను ఏది చెబితే అది అని చెప్పుకొనే పరిస్థితి వచ్చిందని పలువురు అంటున్నారు. ప్రస్తుతం అయితే స్పెషల్ బ్రాంచ్ వ్యవస్థను గందరగోళం సృష్టించి అవినీతి అధికారుల కు పోస్టింగ్ ఇచ్చారని దారుణమైన ఆరోపణలు వచ్చిపడుతున్నాయి. స్పెషల్ బ్రాంచ్‌లో పనిచేసే ఆఫీసర్స్, సిబ్బంది పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది పనిచేసే తీరు నుంచి స్థానికంగా ఉన్న పరిస్థితులు, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే కార్యక్రమాలు, రాజకీయకంగా చోటుచేసుకుంటున్న మార్పులు ఇంకా పోలీస్ విభాగానికి ఉపయోగపడే కీలక సమాచారాన్ని సేకరించి ఉన్నతాధికారులను అప్రమత్తం చేస్తుంటారు. అదే విధంగా పాసుపోర్టు, మిస్సింగ్ డాకుమెంట్స్, జాబ్ వెరిఫికేషన్, పోలీస్ క్లియరెన్స్ సర్టిఫికెట్ తదితర విషయాలకు సంబంధించిన ఎంక్వయిరీ చేసి నివేదికను పీఎస్ అధికారులకు ఇస్తారు.ఈ నివేదిక ఆధారంగా సర్టిఫికెట్‌లను జారీ చేస్తారు. అయ్యితే ఇలా ఎస్బిలో దీర్ఘాకాలంగా కొంత మంది తిష్టవేయడంతో వారు ఈ ఎంక్వయిరీలో అవకతవకలకు పాల్పడుతున్నారనే ఆరోపణలు గట్టిగా వస్తున్నాయి.

### అవినీతి అధికారులకు రాజకీయ అండదండలు..!!

ముఖ్యంగా ల్యాండ్ మిస్సింగ్ డాకుమెంట్స్‌లలో స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది ఎక్కువ శ్రద్ధ చూపిస్తారానే విమర్శలతో పాటు వీటి నివేదికకు లక్షల్లో డబ్బులు చెలించేందుకు దరఖాస్తుదారులు సిద్ధంగా ఉండడంతో స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది ఇలాంటి విచారణల పై ఎక్కువ ఫోకస్ పెడతారని పోలీస్ వర్గాల్లోనే చర్చ ఉంది. దీనికి ఈ విభాగంలో సుధీర్ఘంగా కొంత మంది పనిచేస్తుండడమే ప్రధాన కారణం అని తెలుస్తుంది. దీంతో కొత్త వారికి పనిచేసేందుకు స్పెషల్ బ్రాంచ్‌లో అవకాశం ఇవ్వాలనే వాయిస్ పోలీస్ వర్గాల్లో పెరుగుతుంది. కొంతమంది ఎస్ బి లో పనిచేసే అధికారులు అక్రమాలకు పాల్పడుతూ భారీ ఎత్తున లంచాలు తీసుకుంటున్నట్లు కూడా ఆరోపణలు వస్తున్నాయని పలువురు పేర్కొంటున్నారు. సిపి ఎస్బి లో జరుగుతున్న అవకతవకలపై దృష్టి పెట్టకపోవడం వల్ల అక్కడ పనిచేసే వాళ్లు ఎటువంటి భయం లేకుండా నిర్లక్ష్యంగా తమ విధులు నిర్వహిస్తున్నట్లు పలువురు పేర్కొంటున్నారు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులకు రాజకీయ అండదండలు ఉండటం వల్ల సిపి కూడా వారిపై సరైన చర్యలు తీసుకోవడం లేదనే ప్రచారం జరుగుతున్నట్లు కొందరు చెబుతున్నారు.గత వైకాపా ప్రభుత్వం లో ఇదే అధికారులు కీలక స్టేషన్ లో పని చేశారు.మళ్ళీ కూటమి ప్రభుత్వం వచ్చిన దగ్గర నుండి నగరం విడిచి వెళ్లకుండా ఇక్కడే తిష్ట వేసి మిగిలిన వారికి పోస్టింగ్లు దక్కకుండా కమిషనరేట్ తిష్ట వేసు కూర్చున్నారనే విమర్శలు గుప్పు మంటున్నాయ్..!వాస్తవానికి సీపీ నిక్కచ్చిగా పని చేసే వ్యక్తి గాని స్పెషల్ బ్రాంచ్ బదిలీ పై ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.ఇప్పటికైనా సరైన దృష్టి పెట్టి నిజాయితీ గా విధులు నిర్వహించే అధికారులకు బాధ్యతలు ఇవ్వాలని పలువురు కోరుతున్నారు.

(మొదటి పేజీ తరువాయి)

# ముగ్గురు విద్యార్థులు మృతి



రెండు గ్రామాల్లో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి చెందడంతో గ్రామాల్లో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. బిల్లపుట్టుకు చెందిన భానుతేజ్ నర్సీపట్నంలో 9వ తరగతి చదువుతుండగా సాయి కిరణ్ అరకులోయ సిహెచ్ స్కూల్ లో చదువుతున్నాడు. గంగా వలస కు చెందిన సుశాంత్ గుంట సీమ ఆశ్రమ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు. బిల్లా పుట్టుకు చెందిన ఇద్దరు విద్యార్థులు వేసవి సెలవులు కావడంతో గంగ వలసలోని వారి మేనమామ ఇంటికి చుట్టాలుగా వెళ్లారు. ఆ గ్రామంలోని భానుతేజ్ అనే విద్యార్థితో కలిసి సరదాగా స్నానానికై వెళ్లి మృతి చెందారు. ఈ విషయం ఆ గ్రామస్తులకు సమాచారం అందడంతో చెరువులో వెళ్లి మృతదేహాలను బయటకు తీశారు. సరదాగా ఆడుతూ పాడుతూ ఉండాల్సిన చిన్నారులు చెరువులో మునిగి విగత జీవులుగా మారడంతో వారి తల్లితండ్రులు, కుటుంబీకులు కన్నీరు మున్నీరుతో బోరున విలపించారు. చిన్నారుల మృతదేహాల వద్ద వారి తల్లితండ్రులు రోదిస్తున్న రోదనను ఎవరు ఆపలేకపోయారు. వారి రోదనను చూసిన వారి మనసులంత చలించుకుపోయాయి. ఈ సమాచారం తెలుసుకున్న డి.ఎస్.పి పోలీస్ సిబ్బందితో గంగవలస గ్రామంలో చేరుకుని వారి కుటుంబీకులను పరామర్శించారు. ఆ తర్వాత మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం అరకులోయ ఏరియా హాస్పిటల్ కు తరలించారు. ౹పరిహారం చెల్లించాలని సిపిఎం డిమాండ్:-ఉపాధి హామీ పథకంలో భాగంగా నిర్మించిన చెరువులో స్నానానికని వెళ్లి దిగి మృతి చెందిన గిరి విద్యార్థుల కుటుంబీకులకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని స్థానిక సిపిఎం మండల ప్రధాన కార్యదర్శి ఎస్ బి పోతురాజు డిమాండ్ చేశారు. గిరి విద్యార్థులు ఈ విధంగా మృతిచెందడం ఎంతో బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.చేతికంది వచ్చిన పిల్లలు అకస్మాత్తుగా మృతి చెందడంతో వారి కుటుంబీకులు తీవ్రంగా నష్టపోయారన్నారు. తక్షణమే ప్రభుత్వం అధికారులు స్పందించి నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# అస్త్రం యాప్ ను ప్రారంభించిన హోంమంత్రి అనిత

,ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు పోలీసులు అన్ని విధాలుగా ప్రయత్నాలు చేస్తున్నారని హెూం మినిస్టర్ వంగలపూడి అనిత చెప్పారు. విశాఖ నగరంలో అస్త్రం యాప్ ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ యాప్ ద్వారా విశాఖ లో ట్రాఫిక్ ఎక్కువగా ఉన్న ప్రాంతాలు యాప్ డౌన్లోడ్ చేసుకున్న వారికి తెలుస్తుందని చెప్పారు. దీంతో ప్రజలు వేరే మార్గంలో వెళ్ళి గమ్యస్థానాన్ని త్వరగా చేరుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రజలు కూడా ఈ యాప్ ద్వారా వారికి సమీపంలో ట్రాఫిక్ గాని, యాక్సిడెంట్లు జరిగినా తెలియచేయవచ్చని అన్నారు.విశాఖలో ఎక్కువగా రద్దీ ఉండే ప్రాంతాలు ఉన్నాయన్నారు. విశాఖలో నిత్యం వీఐపీ లా తాకిడి కూడా ఎక్కువగా ఉంటుందన్నారు. ఈ యాప్ ద్వారా రద్దీగా ఉండే ప్రాంతాలను ముందుగానే తెలుసుకొని వేరే మార్గాల్లో వెళ్ళి గమ్య స్తానాన్ని చేరుకోవచ్చని పేర్కొన్నారు.ప్రజలందరూ ఈ యాప్ నీ డౌన్లోడ్ చేసుకొని ట్రాఫిక్ చిక్కుల్లో నుండి బయట పడాలని సూచించారు.ఈ అస్త్రం యాప్ పీపుల్ ఫ్రెండ్లీ యాప్ అని, ఇది మనకి ఎంతో ఉపయోగ పడుతుందని చెప్పారు.కర్ణాటక రాష్ట్రంతో పాటు కొన్ని హాస్టల్లో కూడా అస్త్రం యాప్ గొప్ప సక్సస్ అయిందని పేర్కొన్నారు. ఇప్పుడు తాజాగా విశాఖ లో ఈ యాప్ ను లాంచ్ చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు. ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించడంలో ఈ ప్రభుత్వం ముందు ఉందని వెల్లడించారు.ముఖ్యంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖ పై దృష్టి సారించడం జరిగిందని అన్నారు.భవిష్యత్తులో విశాఖ ఐకానిక్ సిటీగా రూపాంతరం చెందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీసు ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

# విశాఖ రైల్వే స్టేషన్‌లో ఆపరేషన్ గంజా స్పెషల్ డ్రైవ్

1:00 గంటల వరకు విశాఖ రైల్వే స్టేషన్లో గంజాయి రవాణాను అడ్డుకునే ఉద్దేశంతో ప్రత్యేక డ్రైవ్ ను అధికారులు నిర్వహించారు. ఈ తనిఖీలు గంజాయి వంటి అక్రమ పదార్థాలను రైల్వే మార్గాల ద్వారా రవాణా చేయడం నివారించేందుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు.ఈ ప్రత్యేక డ్రైవ్ ను జిఆర్పీ, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్పీఎఫ్), విశాఖ సిటీ లోకల్ పోలీస్, అలాగే వాల్తేర్ డివిజన్ ఆర్పీఎఫ్ డాగ్ స్క్వాడ్ మరియు సిటీ పోలీస్ డాగ్ స్క్వాడ్ సాయంతో సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. ఈ ఆపరేషన్ కు రైల్వే డిఎస్పీ పి.రామచంద్రరావు, మరియు ఇన్స్పెక్టర్ ఆఫ్ రైల్వే పోలీస్, లైన్స్ సర్కిల్ నాయకత్వం వహించారు. జిఆర్పీ,జిఆర్పీ రూరల్ ఆర్పీఎఫ్ ఇన్స్పెక్టర్ ఇన్స్పెక్టర్లు ఆధ్వర్యంలో మొత్తం 50 మంది తనిఖీలో పాల్గొన్నారు. మొత్తం సిబ్బంధి మూడు బృందాలుగా విభజించి, ప్రతి బృందానికి ఐఆర్పీ, ఆర్పిఎస్సి నాయకత్వంలో ఈ ఆపరేషన్ నిర్వహించారు.విశాఖ రైల్వే స్టేషన్లోని అన్ని వేటింగ్ హాళ్లు, క్లోక్ రూములు, పార్శిల్ కార్యాలయాలు మరియు అన్ని ప్లాట్ఫారంలను పూర్తిగా తనిఖీ చేశారు. అంతేకాక, కింది ముఖ్యమైన రైళ్లను కూడా పూర్తిగా తనిఖీ చేశారు. దుర్గ్-విశాఖపట్నం ఎక్స్ ప్రెస్, భువనేశ్వర్-విశాఖ వందే భారత ఎక్స్ ప్రెస్ హౌరా-ఎస్ఎంవీటి బెంగళూరు హంసఫర్ ఎక్స్ ప్రెస్ బెంగళూరు ప్రశాంతి ఎక్స్ ప్రెస్ లో ఈ ప్రత్యేక డ్రైవ్ తో తనిఖీలు చేపట్టారు.రైల్వే స్టేషన్లు సురక్షితంగా మరియు మాదక ద్రవ్యాల నుంచి విముక్తంగా ఉండేలా ప్రభుత్వ రైల్వే పోలీసు, నిరంతర భద్రత పర్యవేక్షణ కొనసాగిస్తుంది రైల్వే డిఎస్పీ పి.రామచంద్రరావు తెలిపారు.

# అంతిమ వీడ్కోలు



మాజీ స్పీకర్ యనమల రామకృష్ణుడు, ఎంపీ భరత్ ,ఎమ్మెల్యేలు వంశీ కృష్ణ శ్రీనివాస్, పంచకర్ల రమేష్ బాబు, వెలగపూడి రామకృష్ణబాబు, గణబాబు, బండారు సత్యనారాయణమూర్తి, మేయర్ పీలా శ్రీనివాస్, మాజీ మేయర్ హరి వెంకట్ కుమారి, డిప్యూటీ మేయర్ గోవింద్, మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్, జిల్లా కలెక్టర్, నగర పోలీస్ కమిషనర్ తదితరులు ఉన్నారు. అనంతరం గాజువాక హైస్కూల్ రోడ్డులోని స్మశాన వాటికకు సింహాచలం భౌతికకాయాన్ని తరలించారు. ఈ సందర్భంగా వేలాది మంది అభిమానులు అక్కడికి చేరుకున్నారు. సింహాచలం భౌతికకాయానికి ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. సింహాచలం భౌతికయానికి అంత్యక్రియలు నిర్వహించినప్పుడు పోలీసులు గాలిలోకి కాల్పులు జరిపారు. సింహాచలం అంత్యక్రియలకు అధిక సంఖ్యలో ప్రముఖులు హాజరవ్వడంతో పెద్ద ఎత్తున బందోబస్తు ఏర్పాటు చేశారు. రాజకీయ ప్రముఖులు పల్లా శ్రీనివాసరావు కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా రాజకీయ ప్రముఖులు మాట్లాడుతూ పల్లా సింహాచలం మృతి పార్టీకి తీరని లోటు అని, సమాజంలో ఉన్నత విలువలు కలిగిన వ్యక్తి ని కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక సంఘ నేతగా, ఎమ్మెల్యేగా, పల్లా సింహాచలం విశాఖకు చేసిన కృషి ఎనలేనిది అని అన్నారు. ఉన్నత విలువలు కలిగిన నేత పల్లా సింహాచలం కాంగ్రెస్ పార్టీలో అరంగేట్రం చేసి అంచలంచెలుగా వివిధ హెూదాల్లో పనిచేసి సింహాచలం తనదైన గుర్తింపు సంపాదించుకున్నారన్నారు. ప్రజల్లో గుండెల్లో పల్లా సింహాచలం అంటే చిరస్థాయిగా నిలిచిపోయే విధంగా పనిచేసి కార్మిక నేతగా కూడా విశాఖ అభివృద్ధి విశేష కృషి చేశారని కొనియాడారు. పల్లా సింహాచలం లాంటి మంచి నాయకులు కోల్పోవడం బాధాకరమన్నారు. అటువంటి మంచి నాయకులు రాజకీయ నాయకులకు ఆదర్శప్రాయం అన్నారు.

# కేజీహెచ్ సూపరింటెండెంట్‌గా డాక్టర్ ఐ.వాణి

బదిలీ చేస్తూ ఉత్తర్వులు పేర్కొంది!.ఉత్తరాంధ్ర లో ప్రసిద్ధ చెందిన కేజీహెచ్ హాస్పిటల్ మరెంత అభివృద్ధి దిశగా పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించేలా కృషి చేసేందుకు పని చేస్తానని డాక్టరు వాణి తెలిపారు.నేడో రేపో బాధ్యతలు స్వీకరించనున్నారు.




## మహిళల జీవన విధానం మెరుగుపరచడమే ప్రభుత్వం ధ్యేయం

**– ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి**

**– దేవరాపల్లిలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ ప్రారంభం**



**దేవరాపల్లి, జూన్ 8, మేజర్‌న్యూస్:** గ్రామీణ మహిళల జీవన విధానం మెరుగుపరచడమే ధ్యేయంగా సీఎం చంద్రబాబు హయంలో కూటమి ప్రభుత్వం పని చేస్తుందని స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి అన్నారు. మండల కేంద్రం దేవరాపల్లిలోని పాత ఎంపీడీవో కార్యాలయంలో ఆదివారం ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ కార్పొరేషన్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కోసం మండలంలోని 700 మంది దరఖాస్తు చేసుకున్నారన్నారు. అందులో ఎంపికైన వారికి రెండు దశల్లో 90 రోజులపాటు శిక్షణ పూర్తి చేసి ఉచితంగా కుట్టు మిషన్, సర్టిఫికెట్ అందజేయనున్నట్లు తెలిపారు. కుట్టు మిషన్ శిక్షణలో ప్రతి మహిళా నైపుణ్యం సాధించి వారి జీవన విధానాన్ని మెరుగుపరుచుకోవాలని సూచించారు. భవిష్యత్తులో వారికి మరిన్ని అవకాశాలు ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, రైవాడ ప్రాజెక్టు చైర్మన్ పోతల పాత్రు నాయుడు, మండల టిడిపి అధ్యక్ష, కార్యదర్శులు పెద్దాడ వెంకటరమణ, దొగ్గ దేముడు నాయుడు, జనసేన మండల అధ్యక్షులు గొర్రెపోటు రామ్మూర్తి నాయుడు, సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ, మాజీ మండల కార్యదర్శి శరఖాన సూర్యనారాయణ, అనకాపల్లి పార్లమెంటు ఉపాధ్యక్షులు చల్లా నానాజీ, మాజీ సర్పంచులు చల్లా తాతయ్యలు, పూడి సత్యారావు, అవుగడ్డ కోటిపల్లి నాయుడు, తెలుగు రైతు ఆర్గనైజింగ్ కార్యదర్శి కడిమి నాగేశ్వరరావు, కర్రీ నాయుడు, బీసీ కార్పొరేషన్ కుట్టు మిషన్ శిక్షణ కోఆర్డినేటర్ కె. రవికుమార్, ట్రైనర్ సంతోషి, కంప్యూటర్ ఆపరేటర్ తేజస్విని తదితరులు పాల్గొన్నారు.

## గౌరీ పరమేశ్వరుల గుడి స్లాబ్ నిర్మాణం



**మునగపాక, జూన్ 8, మేజర్‌న్యూస్:** మండలంలో వాడ్రాపల్లి గ్రామంలో నిర్మిస్తున్న శ్రీగౌరీపరమేశ్వరుల నూతన ఆలయ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఇప్పటికే ఆలయం స్లాబ్ పూర్తవగా ఆలయ మండపం యొక్క స్లాబ్ వేయుటకు ఆదివారం ముహూర్తం చేసారు, గౌరీ యూత్ పర్యవేక్షణలో నిర్మిస్తున్న ఈ ఆలయమునకు గ్రామం నుంచి విరాళాలు వసూలు చేసి, పూర్తిచేయాలని దృఢ సంకల్పంతో గౌరీ యూత్ సభ్యులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు,పెతకం శెట్టి రామాజోగినాయుడు,కొణతల అప్పారావు,కూటమి నాయకులు మల్ల వరహానరసింగరావు,మల్ల రాజేష్, కొయిలాడ దశవతారం,కాండ్రేగుల నూకప్పారావు, సూరిశెట్టి శివాజీ,యల్లపు మోహన్,ఉత్సవ కమిటీ చైర్మన్ మల్ల సంజీవరావు, సూరిశెట్టి సన్యాసినాయుడు, కోయిలాడ వెంకటరెడ్డి నాయుడు,ఆడారి బాలాజీ,మల్ల శంకర్, గౌరీ యూత్ సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయులకు ప్రమోషన్స్ ఇవ్వాలి

**– ఏపి ప్రధానోపాధ్యా సంఘం అధ్యక్షులు వెంకట రమణ**



**అనకాపల్లి, జూన్ 8, మేజర్‌న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ ప్రధానోపాధ్యాయ సంఘం రాష్ట్ర స్థాయి రాష్ట్ర కౌన్సిల్ సమావేశం స్థానిక న్యూ కాలనీ కళ్యాణ మండపంలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి రాష్ట్ర సంఘ నాయకులు, కౌన్సిల్ సభ్యులు, పలువురు ప్రధానోపాధ్యాయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు పి.వెంకట రమణ మాట్లాడుతూ విద్యా పరంగా నాణ్యతను మెరుగు పరుచుటకు, పర్యవేక్షణ పెంచుటకు తక్షణమే ఉన్నత పాఠశాలల హెడ్ మాస్టర్స్, మండల విద్యాశాఖాధికారులకు డిప్యూటీ డి. ఇ. ఓ.లుగా పదోన్నతులు కల్పించాలని అన్నారు. ఇటీవల ఏర్పాటుచేసిన క్లస్టర్ హై స్కూల్స్ హెడ్ మాస్టర్ పోస్ట్ లను గ్రేడ్ - I హెచ్.ఎం. పోస్ట్ గా అప్ గ్రేడ్ చేసి ప్రమోషన్స్ ఇవ్వాలని, ఉమ్మడి సర్వీసు రూల్స్ తయారుచేసి ప్రమోషన్స్ చేపట్టాలని, ఉన్నత పాఠశాలల హెచ్.ఎం పోస్ట్ పేరును మార్పుచేయాలని అన్నారు. దీనిలో ఆర్థిక పరమైన అంశాలతో సంబంధం లేనివి కూడా ఉన్నాయని, ప్రభుత్వం స్పందించి వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఏపీ హెచ్ఎంఏ ను సంస్థాగతంగా బలోపేతం చేయుటకు విస్తృతంగా ప్రచారం చెయ్యాలని, కార్యవర్గ ఎన్నికల గురించి చర్చించారు. ప్రధానోపాధ్యాయులకు పనిభారం తగ్గించాలని, అధికారులు ర్యాంకుల కోసం పరుగులు పెడుతూ, సొంత ఎజెండాలతో విపరీతమైన ఒత్తిడి పెడుచున్నారని, దీనితో ప్రధానోపాధ్యాయులు తీవ్ర ఒత్తిడికి లోనై అనారోగ్యం పాలగుచున్నారని అన్నారు. ఇతర శాఖలలో రికార్డు అసిస్టెంట్ గా ఉద్యోగంలో చేరినవారు డీఈవోలు, ఆర్. జె.డి.లుగా రిటైర్ అవుతున్నారని, 16 నుండి 20 సంవత్సరాలు సర్వీస్ చేసిన హెచ్. ఎం, ఎం. ఇ. ఓ.లకు ప్రమోషన్ లేకుండా రిటైర్ అయిపోవుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెలమల శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వం రాష్ట్ర ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పింఛన్ దారుల కోసం వెంటనే వేతన సవరణ సంఘం (పిఆర్సి) కమిటీ నియమించి ఇంటీరియర్ రిలీఫ్ (ఐఆర్) ను ప్రకటించాలని కోరారు. అలాగే ఉద్యోగులకు డి.ఏ. బకాయిలు విడుదల చేయాలని కోరారు. కోశాధికారి సి.వి.వి.సత్యనారాయణ, సభ్యులు కె. సత్యనారాయణ, సి.హెచ్.రవి, సహాధ్యక్షులు వి. నూకరాజు,అనకాపల్లి జిల్లా అధ్యక్షులు ఏ. వి. హెచ్.శాస్త్రి, కార్యదర్శి ఎం.జె.రవీంద్రబాబు, కోడి శ్రీనివాసరావు, వరాహమూర్తి, శేషగిరిరావు, శ్రీరామ మూర్తి, రామస్వామినాయుడు, శేఖర్ పలువురు ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## శిథిలావస్థకు చేరుకున్న బంగ్లా స్థానంలో నూతన నిర్మాణం



**మునగపాక, జూన్ 8, మేజర్‌న్యూస్:** మండపంలోని తోటాడ పంచాయతీ,గవర్ల అనకాపల్లి గ్రామంలో అరవై ఏళ్ళ క్రితం నిర్మించిన బంగ్లా పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్న నేపథ్యంలో స్థానిక శాసన సభ్యులు సుందరపు విజయ్ కుమార్ రూ.10 లక్షలు మంజూరు చేయడంతో శిథిల భవనం స్థానంలో నూతన నిర్మాణం చేయడానికి నిర్ణయించారు.ఈ మేరకు ఆదివారం భూమి పూజ చేశారు.ఎన్నో ఏళ్ళుగా నిరుపయోగంగా ఉన్న బంగ్లాకు కొత్తరూపు తీసుకొచ్చేందుకు కావాల్సిన సహకారాన్ని అందించిన ఎమ్మెల్యే విజయ్ కుమార్ కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ దొడ్డి మంగవేణి కోటేశ్వరరావు,ఎంపిటిసి కాండ్రేగుల వెంకటలక్ష్మి,టీడీపీ నాయకులు చదరం భాస్కరరావు, పొలమం శెట్టి మురళి,వార్డు సభ్యులు ఆర్.పరమేష్, పి.నరేంద్ర, జనసేన, భాజపా నాయకులు ఆళ్ల వెంకటేష్,బి.గణేశ్,నాయుడు, సూరి అప్పారావు, పి.సుధా కర్,కె.శేషు,దాడి అప్పారావు, కె.నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అందుల మహిళ అంతర్రాష్ట్ర క్రికెట్ పోటీలు ప్రారంభించిన ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్



**అచ్యుతాపురం, జూన్ 8, మేజర్‌న్యూస్:** విశాఖ జిల్లా..ఉక్కునగరం(స్టీల్ సెక్టారు-3), అంధ మహిళల అంతర్రాష్ట్ర క్రికెట్ పోటీలు క్రికెట్ అసోసియేషన్ ఫర్ ది బ్లైండ్ ఇన్ ఆంధ్ర ప్రదేశ్(సీఏబీఏపీ), క్రికెట్ అసోసియేషన్ ఫర్ ది బ్లైండ్ ఇన్ కేరళ(సీఏబీకే) సంయుక్త ఆధ్వర్యంలో ఉక్కు స్టేడియంలో అంధ మహిళల అంతర్రాష్ట్ర క్రికెట్ టోర్నమెంట్ పోటీలు కార్యక్రమంలో..పాల్గొన్న ఎలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మరియు క్రీడాకారులందర్నీ పరిచయం కార్యక్రమంలో భాగంగా నరేంద్ర మోడీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ధన్యవాదాలు తెలిపారు ఆయన మాట్లాడుతూ..ఈ టోర్నీలో ఆంధ్ర, కేరళతోపాటు ఢిల్లీ, ఒడిశా జట్లు ప్రాతినిధ్యం వహించనున్నాయి. దేశంలో పురుషుల క్రికెట్తో పాటు మహిళల క్రికెట్ కూడా శరవేగంగా అభివృద్ధి చెందుతూ ప్రపంచ క్రికెట్ భారత మహిళల జట్టు ప్రత్యేకతను చాటుకుంటోందని, అలాగే దివ్యాంగుల క్రికె ట్ ప్రోత్సహిస్తున్న నేపథ్యంలో అంధుల మహిళల క్రికెట్లోనూ ప్రతిభను ప్రపంచానికి చాటిచెప్పడమే ప్రధాన ఉద్దేశంగా ఈ టోర్నీ మహిళల్లో నైపుణ్యాన్ని గుర్తించడమే కాకుండా సాధికారితకు అవకాశం కల్పిస్తున్నామన్నారు ఆయన అన్నారు...

## దేవరాపల్లిలో ఇసుకను దోసేస్తున్నారు..!

**– ఉచితాన్ని అడ్డుపెట్టుకున్న ఇసుకాసురులు**

**– కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామన్న గ్రామస్తులు**



**దేవరాపల్లి, జూన్ 8, మేజర్‌న్యూస్:** ఉచితం అనే పథకాన్ని అడ్డం పెట్టుకుని దేవరాపల్లి మండలంలో ఇసుకను దోసేస్తున్నారు. ఈ అక్రమ దందాకు శారదానది అడ్డాగా మారింది చింతలపూడి నుంచి బోయిలకింతాడ వరకు అడ్డూ అదుపు లేకుండా ఇసక అక్రమ రవాణా జరుగుతోంది. నదిలో ఎంత లోతు తవ్వాలనే దానిపై ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలిచ్చినా ఇసుక వ్యాపారులు వాటిని బేఖాతరు చేస్తున్నారు.. మండలంలోని తిమిరాం శివాలయానికి ఎదురుగా శారదానది ప్రవహిస్తోంది. నదీ తీరంలో ప్రతీ శుక్రవారం పశువుల సంత జరుగుతుంది. తిమిరాం నుంచి మామిడిపల్లి తదితర గ్రామాలకు వెళ్లే వారంతా నదిలో నీటి ప్రవాహం తగ్గినపుడు గతంలో నది దాటి సురక్షితంగా అవతలి ఒడ్డుకుని చేరుకునే వారు. ఇష్టాను సారంగా నదిలో ఇసుక తవ్వేస్తుండటంతో గతంలో ఓ యువకుడు ఈ గొయ్యిలో పడి మృతి చెందాడు. తాజా అదే ప్రాంతంలో సుమారు 400 నుంచి 500 అడుగుల లోతులో ఈ తవ్వకాలు జరుగుతుండటంతో ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. కార్తీక మాసంలో నదిలో మహిళలు స్నానాలు చెయ్యడానికి వెళ్లే దారిలోనూ, రజకులు నిత్యం బట్టలు ఉతికే ప్రాంతంలోనూ విచ్చలవిడిగా తవ్వకాలు సాగిస్తున్నారు. ఇదే ప్రాంతంలో ప్రతీ ఏడాది తీర్థం జరిగే సమయంలో ఎడ్ల పందాలు నిర్వహించే వారు. ప్రస్తుతం అదే ప్రాంతంలో ఇసుక తవ్వకాలు నిత్యం జరుగుతున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఇసుక తవ్వకాలు ఆపక పోతే రూ. కోటి విలువైన పంట నష్టపోతానని మండలంలోని తిమిరాం గ్రామానికి చెందిన రైతు రెడ్డి సింహాద్రిప్పుడు ఆవేదన వ్యక్తం చేశారు. తిమిరాం శివాలయానికి ఎదురుగా ఇసుక తవ్వకాలను వెంటనే ఆపాలని. ఆ మాత్రం వరదలొచ్చినా శారదానది ప్రవాహానికి నా జిరాయితిలో వేసిన సిరి గంధం చెట్లన్నీ కొట్టుకుపోయే ప్రమాదం ఉంది. అదే జరిగితే నాకు రూ. కోటి వరకు నష్టం జరుగుతుంది. అధికారులు స్పందించకుంటే జిల్లా కలెక్టరుకు ఆధారాలతో ఫిర్యాదు చేస్తానని ఆయన ఆదివారం స్థానిక విలేకరులకు తెలిపారు.

## అభివృద్ధి పథంలో కుమిలి సొసైటీ



**పూసపాటిరేగ, జూన్ 8, మేజర్ న్యూస్:** కుమిలి సొసైటీ సహకార సంఘం అభివృద్ధి పదంలో నిలుస్తోందని సొసైటీ అధ్యక్షులు ఏవి సత్యనారాయణ అన్నారు. బ్యాంకు లావాదేవీలతో పాటు రైతుల సభ్యత్వ నమోదు రుణాలు సేవా కార్యక్రమాల విషయంలో పూర్తిస్థాయిలో సొసైటీ ఆన్లైన్ సేవలు అందుబాటులోకి వచ్చినట్లు ఈ సందర్భంగా కార్యదర్శి పేర్కొన్నారు. రూ.8 కోట్ల టర్నోవర్ ఉన్న సహకార సంఘం రుణాలు తీసుకోవడంతో పాటు రుణాలను రెన్యువల్ చేయడంతో పాటు వడ్డీలను చెల్లించడంలో కూడా రైతులు ముందంజలో ఉన్నట్లు స్పష్టం చేశారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పంటలకు కావలసిన యూరియా రాయితీపై అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ఇప్పటికే విద్యుత్ బిల్లులతో పాటు రైల్వే టికెట్లను ఆన్లైన్ విధానములో సహకార సంఘం ద్వారా సేవలను అందిస్తుండగా, భవిష్యత్తులో కూడా ఫ్లైట్ టికెట్లను కూడా విక్రయించే విధంగా ఉన్నతాధికారులు చర్యలు తీసుకునేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఈ సందర్భంగా సత్యనారాయణ వివరించారు.

## డీసీఎంఎస్ సేవలను విస్తృతం చేస్తాం : చైర్మన్ గొంప కృష్ణ



**విజయనగరం కలెక్టరేట్, జూన్ 8, మేజర్ న్యూస్:** జిల్లా సహకార మార్కెటింగ్ సంఘం లిమిటెడ్ సేవలను విస్తృతం చేయడం ద్వారా ఆ సంఘాన్ని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని చైర్మన్ గొంప కృష్ణ అన్నారు. స్థానిక సంఘ కార్యాలయంలో ఆదివారం అట్టహాసంగా జరిగిన కార్యక్రమంలో ఆయన ఉమ్మడి విజయనగరం జిల్లా డీసీఎంఎస్ చైర్పర్సన్ గా పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఆయన చేత డీసీఎంఎస్ జిల్లా మేనేజర్ సాయికుమార్ సంతకాలు చేయించి బాధ్యతలను అప్పగించారు. ఈ సందర్భంగా కృష్ణ మీడియాతో మాట్లాడుతూ చైర్ పర్సన్ గా తనకు ప్రభుత్వం నుంచి లభించే గౌరవ వేతనం, ఇతర అలవెన్స్ లు గాని తీసుకోబోనని, ఆ డబ్బును డీసీఎంఎస్ ను బలోపేతం చేసేందుకు వినియోగిస్తానని ప్రకటించారు. డీసీఎంఎస్ ఫలాలను అందరికీ అందించేందుకు సాయశక్తులా కృషి చేస్తానని అన్నారు. సంఘం ఆదాయాన్ని పెంచేందుకు ప్రయత్నిస్తానని, సేవలను మరింత ఎక్కువ మందికి అందిస్తానని తెలిపారు. పార్టీ విజయం కోసం తాను పడిన కష్టానికి ప్రతిఫలంగా ఈ పదవిని అందించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి, మంత్రి నారా లోకేష్ కు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.బాధ్యతలు స్వీకరించిన గొంప కృష్ణను మంత్రులు గుమ్మడి సంధ్యారాణి, కొండపల్లి శ్రీనివాసరావు, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యేలు కిమిడి కళా వెంకట్రావు, కోండ్రు మురళీమోహన్, పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు, బోనెల విజయచంద్ర, కోళ్ల లలిత కుమారి, బిజెపి జిల్లా అధ్యక్షులు రాజేష్ వర్మ, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కె నాయుడు, గండి బాబ్జీ, పలువురు నేతలు, నాయకులు, కార్యకర్తలు అభినందించారు. కార్యక్రమంలో డిసిఎంఎస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## విజయనగరంలో ఉపాధ్యాయ సంఘాల ధర్నా .!




**వెంరకముడిదాం జూన్ 8 మేజర్ న్యూస్:** ఉపాధ్యాయ ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఆదివారం విజయ నగరంలో ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ ధర్నాలో బాగంగా పి ఆర్ టి యు స్టేట్ అసోసియేట్ ప్రెసిడెంట్ ఆల్తి రాంబాబు మాట్లాడుతూ యస్ జి టి లకు మాన్యువల్ కౌన్సిలింగ్ నిర్వహిస్తామని గతంలో గౌరవ కమిషనర్ ఉపాధ్యాయ సంఘాలకు ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని కోరారు. ఎమ్మార్సీ లలో జరుగుతున్నటువంటి వెబ్ కౌన్సిలింగ్ను నిలుపదల చేసి మాన్యువల్ కౌన్సిలింగ్ నిర్వహించాలని మరియు రోల్ ఆధారంగా మిగులు యస్ జి టి లను అవరోహణ క్రమంలో బదిలీలకు ముందే సర్దుబాటు చెయ్యాలని, తుది సీనియారిటీ జాబితాలు పూర్తిగా విడుదల చేయాలని కోరారు. అలాగే ఉపాధ్యాయులు గ్రీవెన్స్ పరిష్కారం చెయ్యాలని కోరారు.

## నేడు బాడంగిలో యోగాంధ్రా మెగా ర్యాలీ



**బాడంగి, జూన్ 8, మేజర్ న్యూస్:** ప్రభుత్వం ఆదేశాలు మేరకు బాడంగి లో నేడు సోమవారం ఉదయం 6:30 గంటలకు బాడంగి హై స్కూల్ నుండి యోగాంధ్రా మెగా ర్యాలీ ఘనంగా నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ఎస్. రామకృష్ణ తెలిపారు ఆదివారం ఓ సందర్భంలో ఆయన మాట్లాడుతూ, ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని శాఖల అధికారులు తమ కార్యాలయ సిబ్బందితో కలసి తప్పనిసరిగా హాజరు కావలసినదిగా సూచించారు. యోగాపై అవగాహన కల్పించడానికి చేపట్టే ఈ ర్యాలీ ప్రతి ఒక్కరిలో ఆరోగ్య చైతన్యం కలిగించాలనే లక్ష్యంతో జరుగుతోంది.అదేవిధంగా, అదే రోజున మండలంలోని అన్నీ గ్రామ సచివాలయాల్లో కూడా గ్రామ స్థాయి సిబ్బంది, ప్రజాప్రతినిధుల సమన్వయంతో యోగాంధ్రా కార్యక్రమం నిర్వహించాలని, ప్రతి గ్రామంలో గ్రామ ర్యాలీని విజయవంతంగా నిర్వహించేందుకు పంచాయితీ కార్యదర్శులు తగిన ఏర్పాట్లు చేయాలని ఎంపీడీవో సూచించారు.ఈ కార్యక్రమం ద్వారా ఆరోగ్యంపై అవగాహన పెంపొందించాలని, ప్రతి ఒక్కరూ భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు




# రైతాంగానికి తోడ్పాటునందిస్తాం

### డీసీసీబీ ఛైర్మన్ కిమిడి నాగార్జున



**విజయనగరం కలెక్టరేట్, జూన్ 8, మేజర్ న్యూస్:** జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ద్వారా వ్యవసాయ రంగానికి, రైతులకు తోడ్పాటును అందించేందుకు కృషి చేస్తానని చైర్మన్ కిమిడి నాగార్జున అన్నారు. స్థానిక ప్రైవేటు కల్యాణ మండపంలో ఆదివారం అత్యంత అట్టహాసంగా జరిగిన కార్యక్రమంలో, డిసిసిబి చైర్మన్ గా ఆయన బాధ్యతలను స్వీకరించారు. డిసిసిబి సీఈవో ఉమామహేశ్వరరావు ఆయన చేత పదవీ స్వీకారం చేయించారు.ఈ సందర్భంగా నాగార్జున పదవీ ప్రమాణం చేస్తూ, డిసిసిబి అభివృద్ధికి తన సాయి శక్తులా కృషి చేస్తానని అన్నారు. చైర్మన్గా రాజ్యాంగం తనకు అప్పగించిన బాధ్యతలను నెరవేరుస్తానని, డిసిసిబి సంఘాన్ని, బ్రాంచులను అంతఃకరణ శుద్ధితో పరిరక్షిస్తానని పేర్కొన్నారు. బ్యాంకు చైర్ పర్సన్ గా అత్యున్నత ప్రమాణాలను పాటిస్తానని, సేవలను విస్తృతం చేస్తానని చెప్పారు. చైర్పర్సన్ గా బాధ్యతలను స్వీకరించిన నాగార్జునను, రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, రాష్ట్ర ఎంఎస్ఎమ్ఈ, సెర్ఫ్, ఎన్ఆర్ఐ వ్యవహారాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యేలు, సీనియర్ నాయకులు కిమిడి కళా వెంకట్రావు, కోండ్రు మురళీమోహన్, కోళ్ల లలిత కుమారి, బోనెల విజయ్ చంద్ర, లోకం నాగ మాధవి, పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు, మాజీ కేంద్రమంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు, మాజీ మంత్రి కిమిడి మృణాళిని, మాజీ శాసనసభ్యులు ఆర్పి భంజ్ దేవ్, కిమిడి గణపతి రావు, డాక్టర్ కే ఏ నాయుడు, బిజెపి జిల్లా అధ్యక్షులు రాజేష్ వర్మ, పలువురు నేతలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున అభినందించారు

# అరకొర వరి విత్తనాలతో దగా పడ్డ రైతులు.!

- **తాంబూలాలు ఇచ్చాం. తన్నుకు చావండి.!**
- **గ్రామానికి పది బస్తాలు. పది మందికి ఒకే బస్తా.!**
- **ప్రైవేటు డీలర్లకు లబ్ది చేకూరే విధంగా చర్యలు.!**
- **అంకెల గారడీతో మభ్య పెడుతున్న అదికారులు.!**



**మెరకముడిదాం జూన్ 8 మేజర్ న్యూస్:** అరకొర వరి విత్తనాల సరఫరా తో వ్యవసాయ అధికారులు చేతిలో రైతులు ప్రతీ ఏటా దగా పడుతూనే ఉన్నారు. అంకెల గారడీ తో రైతులను అధికారులు మభ్యపెడుతున్నారు. అవిగో అన్ని విత్తనాలు, ఇవిగో ఇన్ని విత్తనాలని రైతులకు తప్పుడు సమాచారం ఇస్తున్నారు. తీరా ఇచ్చేసరికి 50 శాతం కూడా రావు. వచ్చినవి తక్కువ చెప్పేవి ఎక్కువ. 9 వేల ఎకరాలు సాగుకు 1920 క్వింటాళ్ల వరి విత్తనాలు ఇండెంట్ ఇచ్చామని అదికారులు చెభుతున్న అదికారులు ఇప్పటి వరకూ ఎన్ని బస్తాలు తెచ్చారో చెప్పాలని రైతులు కోరుతున్నారు. అదికారులు చెప్పే అంకెకు మండలానికి ప్రస్తుతం వచ్చిన అంకెలకు భారీ వ్యత్యాసం కనిపిస్తుంది. అధికార్లు చెప్పేవి కాకి లెక్కలు గానే కనిపిస్తున్నాయి.అధికార్లు అంకెకు గ్రామ సచివాలంనకు వచ్చిన ధాన్యం బస్థాలుకు పొంతన లేకుండా ఉంది సీజన్ పూర్తయ్యే నాటికి అందులో సగం విత్తనాలు వస్తే గగనమే. మేజరు పరిశీలన లో అనేక ఆసక్తి కర విషయాలు వెలుగుచూశాయి. ఒక్కో గ్రామ సచివాలయానికి 50 బస్తాలు దింపుచేసి చేతులు దులుపేసి కొంటున్న వ్యవసాయ అధికారులు తీరు విత్తన డీలర్లు కు పరోక్షంగా కాసులు వర్షం కురిపిస్తుంది. గ్రామానికి పది బస్థాలు పంపించి "తాంబూలాలు ఇచ్చాం. తన్నుకు చావండి". అన్నట్లు అధికారులు వ్యవహరిస్తున్న తీరును మండల రైతులు తప్పుపడుతున్నారు.ప్రచార సాధనాల్లో విత్తనాలకు లోటు లేదని చెబుతూనే అరకొర వరి విత్తనాలు సరఫరా చేసి చివరిలో చేతులు దులుపేసికొని , ఠాగూర్ టైపులో విత్తన కొరత ఏర్పడినట్లు సీన్ క్రియేట్ చేసి ప్రైవేటు విత్తన డీలర్లు లబ్ధి చేకూర్చే విధంగా అధికారులు వ్యవహరిస్తున్నారు .దీని వల్ల అంతిమంగా వరి విత్తనాలును రైతులు బ్లాకులో కొనుక్కోవాల్సి వస్తుంది. ప్రతీ ఏటా అధికారులు మొదట్లో అవిగో, ఇవిగో అంటూ, ఆఖరి నిముషంలో రైతులకు బొమ్మ చూపించి, దిమ్మ తిరిగేలా చేయటం వ్యవసాయ అధికారులు కు ప్రతీ ఏటా షరా మామూలే.




## ఉపాధి పనులలో "న్యాయానికి సంకెళ్లు"

**- ఫీల్డ్ అసిస్టెంట్ నిర్వాకం తో బయట పడ్డ అక్రమాలు**
**- 14గ్రూపుల్లో సుమారు 120 కూలీలకు తీవ్ర నష్టం జరిగిందని కలెక్టర్ కు పిర్యాదు - ఫీల్డ్ అసిస్టెంట్ బందువులకు రోజుకు 244.46 రూపాయాలు, కానీ వారికి 16 రూపాయలు వంతున నమోదు - కలెక్టర్ ఆదేశాలు దిక్కరించి, అక్రమాలకు పాల్పడిన ఫీల్డ్ అసిస్టెంట్ కు దర్యాప్తు అధికారి వత్తాసు ?**



**కొత్తూరు, జూన్ 8, మేజర్న్యూస్:** కొత్తూరు మండలం వాసప గ్రామంలో చేపట్టిన ఉపాధి పనుల్లో జరిగిన అక్రమాలపై దర్యాప్తు నిర్వహించిన డ్వామా అధికారి "న్యాయానికి సంకెళ్లు "వేశారని ఉపాధి కూలీలు తీవ్ర స్థాయిలో ఆరోపిస్తున్నారు. తమకు న్యాయం జరిగేవరకు పోరాడుతామని స్పష్టం చేస్తున్నారు. ఈ మేరకు ఉపాధి పనుల్లో చోటు చేసుకొన్న అక్రమాలపై డ్వామా పిడి, జిల్లా కలెక్టర్ స్వప్నిల్లో దినకర్ పుండ్కర్ కు వసప పంచాయితీ లో కొంతమంది ఉపాధి కూలీలు పిర్యాదు చేశారు దీనిపై సమగ్ర విచారణ కోసం హిరమండలం ఏ పి డి రాధకు దర్యాప్తు అధికారిగా నియమించారు. పంచాయతీ లో బ్యాచ్ లు 13 ఉన్నాయి. ఇందులో వాసప కాలనీలో 4, పాత ఊరు లో 9బ్యాచ్ లు ఉన్నాయి. ఈ తొమ్మిది బ్యాచ్ ల్లో నాలుగు బ్యాచ్ లు పీల్డ్ అసిస్టెంట్ బంధువులు ఉన్నట్లు అన్యాయానికి గురైన కూలీలు చెబుతున్నారు. ఈ నాలుగు బ్యాచ్ లకు చెందిన కూలీలకు ఆరు పనిదినాలకు, ఒకరోజు సెలవు చూపిస్తూ ఒక్కక్కరికి రోజుకు 244.46 కూలివేశారని పిర్యాదు లో పేర్కొన్నారు. మిగిలిన ఐదు బ్యాచ్ లకు చెందిన కూలీలకు రోజు కు 16రూపాయలు వంతున నమోదు చేశారని పేర్కొన్నారు. ఐదు బ్యాచ్ లకు సుమారు మూడు కిలో మీటర్లు దూరంలో పనికల్పించగా, నాలుగు బ్యాచ్ లకూలీలకు సుమారు అర కిలోమీటరు దూరంలో పని కల్పించారని పిర్యాదులో పేర్కొన్నారు. పీల్డ్ అసిస్టెంట్ అక్రమాలు వెలుగు లోనికి వచ్చిన తర్వాత స్థానిక ఏ పి ఓ పిర్యాదు చేసినా పట్టించు కోకుండా పిల్డ్ అసిస్టెంట్ కు వత్తాసు ఏ పి ఓ పలికారని కూలీలు వెల్లడించారు. స్థానిక ఉపాధి అధికారులు పట్టించుకోనందున జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేసినట్లు సర్పంచ్ వలురౌతు ఆఫీసు తెలిపారు. పిర్యాదు పై విచారణ జరిపి నివేదిక అందజేయాలని హిరమండలం డ్వామా ఏ పి డి రాధ కు ఆదేశించారు. స్థానిక సచివాలయం లో కూలీలు సమక్షంలో పీల్డ్ అసిస్టెంట్, కంప్యూటర్ ఆపరేటర్, టెక్నీకల్ అసిస్టెంట్ ను విచారణ జరిపారు. విచారణ లో పిల్డ్



అసిస్టెంట్ అక్రమాలు పూర్తి వివరాలు ఏ పి డి రాధకు తెలియ జేశారు. అయితే విచారణ లో వెలుగు చూసిన అక్రమాలు ప్రక్కన పెట్టి కూలీలు చేసిన ఆరోపణలు రుజువు కాలేదని,దర్యాప్తు అధికారి ఏ పి డి "న్యాయానికి సంకెళ్లు" వేసి పిల్డ్ అసిస్టెంట్ కు అనుకూలంగా నివేదిక ఇచ్చారని సర్పంచ్ ఆఫీస్ తో సహా ఉపాధి కూలీలు ఆరోపిస్తున్నారు. ఇది ఇలా ఉండగా మరుగు దొడ్ల నిర్మాణంలో అక్రమాలకు పాల్పడ్డారన్న ఆరోపణలు పై పీల్డ్ అసిస్టెంట్ ను మూడునెలలు సస్పెండ్ చెయడం విధితమే. దర్యాప్తుసమయంలో స్థానిక ఏ పి ఓ సెలవు పెట్టి వెళ్ళిపోగా మళ్ళీ దర్యాప్తు ముగిసిన తర్వాత విధుల్లోనికి చేరడం గమనార్హం.ఏ పి డి రాధ నిర్వాకం పైసర్పంచ్ తో సహా ఉపాధి కూలీలు జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేయనున్నట్లు విశ్వాసనీయ సమాచారం.

## నేడు ప్రజా ఫిర్యాదుల నమోదు, పరిష్కార వేదిక

### జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ వెల్లడి



**శ్రీకాకుళం, జూన్ 8, మేజర్న్యూస్:** నేడుప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదిక జిల్లా పరిషత్ లో నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఒక ప్రకటనలో ఆదివారం వెల్లడించారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ లో వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చునని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అర్జీ దారుల అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి సమాచారం గూర్చి తెలుసుకోవాలంటే 1100 (డబల్ వన్ డబల్ జీరో)కి నేరుగా కాల్ చేయవచ్చని వివరించారు. అర్జీదారులు గమనించి నేడు నిర్వహించే ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మహిళలను కించపరచడం హేయమైన చర్య



**ఆమదాలవలస, జూన్ 8, మేజర్న్యూస్:** రాష్ట్రంలో ప్రజలు ఎన్నికల్లో బుద్ధి చెప్పినప్పటికీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, సాక్షి మీడియాకు జ్ఞానోదయం కాకపోవడం దురదృష్టకరమని జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు తమ్మినేని సుజాత అన్నారు. రాజధానిపై విషం కక్కి మహిళలకు కించ పరచడంపై పట్టణ టిడిపి మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సుజాత తో పాటు సీనియర్ న్యాయవాది కణితి విజయలక్ష్మి భాయ్, పట్టణ టీడీపీ మహిళా నాయకులు ఎన్ని శ్రీదేవి, సిమ్మ మాధవి, బోయిన సునీత, గుడ్ల రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో ఎస్సై బాలరాజుకు ఫిర్యాదు అందిస్తూ ఇటీవల సాక్షి టీవీ లైవ్ డిబేట్లో అమరావతి వేశ్యల రాజధాని అంటూ రాజధాని నిర్మాణం పైన రాష్ట్ర మహిళ పైన కించపరిచే విధంగా విమర్శలు చేయడం పట్ల తమ మనోభావాలు దెబ్బతిన్నాయని వారు ఆవేదన వ్యక్తపరిచారు. దీనికి బాధ్యులైన సాక్షి టీవీ యాజమాన్యం కొమ్మినేని శ్రీనివాసరావు, వి వి ఆర్ కృష్ణంరాజులపై చట్టపరంగా కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మహిళా నాయకులు అన్నెపు రాజ్యలక్ష్మి, కూన ధనలక్ష్మి, హడ్కో కాలనీ, కొత్త వీధి, ఐజేనాయుడు కాలనీలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## షైనింగ్ స్టార్ అవార్డులకు ఎంపికైన మోడల్ స్కూల్ విద్యార్థులు




**నరసన్నపేట, జూన్ 8, మేజర్న్యూస్:** పోలాకి మండలం ఈదులవలస ఏపీ మోడల్ పాఠశాల విద్యార్థులు సుస్మిత, శ్రీవల్లి షైనింగ్ స్టార్ అవార్డులకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ పైడి ప్రవీణ తెలియజేశారు. 2024-25 విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో అత్యధిక మార్పులు సాధించినందుకు ఈ అవార్డు ను ప్రభుత్వం అందిస్తుందని ఆమె అన్నారు. ప్రతిభగల విద్యార్థులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అందించే నగదు బహుమతి విద్యార్థుల ఉన్నత చదువులకు ఉపయోగపడుతుందని, వీరిని ఆదర్శంగా తీసుకుని ఇంకొంతమంది విద్యార్థులు ప్రభుత్వ అవార్డులు రివార్డులు సాధించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించిన ఈదులవలస మోడల్ పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు. జిల్లా కేంద్రంలో సోమవారం నిర్వహించిన అభినందన కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రభుత్వం మంజూరు చేసిన 20000 రూపాయల నగదు, ప్రశంసా పత్రం గోల్డ్ మెడల్ అందజేస్తారు.

## పారా స్పోర్ట్స్ చైతన్య యాత్ర పోస్టర్స్ ఆవిష్కరణ



**పోలాకి, జూన్ 8, మేజర్న్యూస్:** దివ్యంగులైన క్రీడాకారులకు ప్రభుత్వం కల్పిస్తున్న సువర్ణ అవకాశాల పట్ల అవగాహన కల్పించేందుకు పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో చేపట్టిన పారా స్పోర్ట్స్ చైతన్య యాత్ర నరసన్నపేట చేరుకున్న సందర్భంగా యాత్రకు సంభందించిన పోస్టర్లను ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ఆదివారం కత్తిరివానిపేట క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం దివ్యాంగులకు అండగా ఉందని, జి. ఓ. నంబర్ 4 ద్వారా 3 శాతం ప్రభుత్వ ఉద్యోగాలను రాతపరీక్ష లేకుండా నేరుగా పారా క్రీడలు ఆడే దివ్యాంగులకు కల్పించడం అద్భుతమైన అవకాశమని అన్నారు. అలాగే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మెడల్స్ సాధించిన పారా క్రీడాకారులకు కోట్లాది రూపాయిలు నగదు ప్రోత్సాహం అందిస్తుందని అన్నారు. ఈ అవకాశాలను దివ్యంగులంతా అందిపుచ్చుకునేందుకు ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. యాత్ర విజయవంతం కావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పారా స్పోర్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి వి. రామస్వామి, విజయనగరం గౌరవ అధ్యక్షులు కె. దయానంద్, విశాఖపట్నం గౌరవ అధ్యక్షులు డాక్టర్. షీతల్ మదన్, యాత్రకు సహకారం అందిస్తున్న ట్రైన్ ట్రస్ట్ కో ఆర్డినేటర్ సురేష్, పారా నేషనల్ మెడలిస్ట్ రమణమూర్తి, అచ్యుతరావు, నేషనల్ స్విమ్మర్ రవికుమార్, ఇంటర్నేషనల్ మెడలిస్ట్ శివగంగా తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారు

**- తెలుగు మహిళా అధ్యక్షురాలు గొండు.స్వాతిశంకర్**



**శ్రీకాకుళం, జూన్ 8, మేజర్న్యూస్:** భారతీయ సంస్కృతి, సాంప్రదాయాల తెలుగు నేలపై పుట్టి, మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారని, తెలుగు మహిళా అధ్యక్షురాలు గొండు.స్వాతిశంకర్ అన్నారు. సాక్షి మీడియా కెఎస్ఆర్ లైవ్ లో కృష్ణం రాజు అమరావతి మహిళలను, మహిళా రైతులను కించపరుస్తూ వేశ్యలు అనే పదాన్ని కూడా వాడడం జరిగిందని, అమరావతి అభివృద్ధిని చూడలేని జగన్మోహన్ రెడ్డి ఇలాంటి తప్పుడు వ్యక్తులతో, తప్పుడు ఆరోపణలు పెట్టి, అమరావతి పై విషంచల్లి అయిదు కోట్ల ఆంధ్రప్రజలు అభినందిస్తున్న రాజధానిని కించపరచడమే ధ్యేయంగా ప్రవర్తిస్తున్నట్టు అనిపిస్తుందన్నారు. పాలించిన ఐదేళ్లు అభివృద్ధి చేయకపోగా, ఇప్పుడు కూడా జగన్మోహన్ రెడ్డి ఆ అభివృద్ధిని ఆపాలనే కోణంలో ఇలాంటి తప్పుడు వ్యక్తులకు చెప్పి, తప్పుడు మాటలు ఆడించేటట్టుగా చేస్తున్నారని, జగన్మోహన్ రెడ్డి పైన ఈ ఐదు కోట్ల ఆంధ్రమహిళలు మనోవేధనకు గురిచేసే విధంగా మాట్లాడిన కృష్ణంరాజు లైవ్ టెలికాస్ట్ చేసిన సాక్షి మీడియా పైన, ఇటువంటి తప్పుడు కథనాలు పునరావృతం కాకుండా చూడాలని, ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేస్తూ, కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళా అధికారులు, డివిజన్ ఇంచార్జులు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గం



**అనకాపల్లి, జూన్ 8, మేజర్‌న్యూస్:**అనకాపల్లి జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం ఆదివారం జరిగింది. సంఘం అధ్యక్షుడుగా పొన్నాడ వెంకట సత్య నర్సింహాచారి(పెద్దబాబు), ప్రధాన కార్యదర్శిగా యండపల్లి మోహన్ బ్రహ్మాజీ, కోశాధికారిగా కిల్లాడ శ్రీనివాసరావు ప్రమాణ స్వీకారం చేశారు. అలాగే సంఘం గౌరవ అధ్యక్షులుగా బెన్నబత్తుల వెంకటరావు, కోసూరు మన్మధరావు, కొమ్మోజు రామకృష్ణ, కాకినాడ శ్రీనివాసరావు ప్రమాణస్వీకారం చేశారు. వీరితోపాటు 11 మంది ఉపాధ్యక్షులుగా, 11 మంది సహాయ కార్యదర్శులుగా ప్రమాణస్వీకారం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి గోడి నర్సింహాచారి, మాజీ కార్పొరేటర్ బోదిలపాటి ఉమా మహేశ్వరావు, లీగల్ అడ్వైజర్, న్యాయవాది చేబోలు శ్రీరామచంద్రమూర్తి హాజరయ్యారు. వారి సమక్షంలో ప్రమాణస్వీకార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా అనకాపల్లి నగర స్వర్ణకార సంఘం అధ్యక్షులు వెదురుపర్తి సుందరయ్య(బాబి), కార్పెంటర్ సంఘం అధ్యక్షులు కోరుకొండ వెంకటరావు వ్యవహారించారు. ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణ సంఘ నేతలు గోడి నర్సింహాచారి, బోదిలపాటి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ తమ వంతు సహాయ సహాకారాలు సంఘానికి ఎల్లవేళలా ఉంటాయని హామీ ఇచ్చారు. విశ్వబ్రాహ్మణులు సమాజంలో రాజకీయంగా, సామాజిక, ఆర్ధికంగా బలోపేతం కావాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. విశ్వబ్రాహ్మణులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని, ఆయా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళనున్నట్టు తెలిపారు.

## మంత్రి లోకేష్ పర్యటన భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ మాధవ్‌రెడ్డి



**పార్వతీపురం, జూన్ 8, మేజర్‌న్యూస్:** కాన్వాయ్ వచ్చే రూట్ పరిశీలించి, బందోబస్తు విధులకు హాజరైన పోలీస్ అధికారులు సిబ్బంది నిర్వర్తించవలసిన విధుల గురించి పలు సూచనలు జారీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ జూన్ 09వ తారీఖున పార్వతీపురం మన్యం జిల్లా, పార్వతీపురం పట్టణంలోని రాయల్ కన్వెన్షన్ హాల్ నందు పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలలో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు సత్కరించుటకు గాను ఏర్పాటు చేసిన "షైనింగ్ స్టార్స్ అవార్డు" కార్యక్రమంలో పాల్గొని, విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడే కార్యక్రమానిక వెంకంపేట గ్రామం దగ్గర్లో గల మైదానంలో నిర్వహించు బహిరంగ సభకు రానున్న నేపథ్యంలో, సుమారు 370 మంది పోలీసు సిబ్బంది, అధికారులతో ప్రణాళికబద్ధమైన పటిష్ట బందోబస్తూ ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి, పేర్కొన్నారు. పర్యటన బందోబస్తూను 08సెక్టార్లుగా విభజించి తగిన బందోబస్తూ ఏర్పాటు చేయడమైనదని, ఈ బందోబస్తూ ఏర్పాట్లును పార్వతీపురం ఏఎస్పీ శ్రీమతి అంకిత సురాన, పర్యవేక్షిస్తారారని తెలియజేసారు.రాయల్ కన్వెన్షన్ హాల్ను, బహిరంగ సమావేశ సభాస్తలిని పరిశీలించారు. పటిష్ట భద్రత , ట్రాఫిక్ తదితర అంశాలలో ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు.అనంతరం కాన్వాయ్ రూట్లను పరిశీలించి కాన్వాయ్ వచ్చేటప్పుడు బందోబస్త్ సిబ్బంది అత్యంత అప్రమత్తంగా ఉండాలని, కాన్వాయ్ వెళ్లే మార్గంలో ఎలాంటి ఆటంకాలు కలగకుండా రూట్ బందోబస్తు ఏర్పాటు చేసి ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు.బందోబస్తు విధులకు హాజరైన పోలీస్ అధికారులు, సిబ్బంది నిర్వర్తించవలసిన విధుల గురించి పార్వతీపురం సబ్ డివిజన్ అధికారి శ్రీమతి అంకిత సురాన, బ్రీఫింగ్ నిర్వహించి పోలీస్ అధికారులు సిబ్బంది మీకు కేటాయించిన విధి నిర్వహణ స్థానాల్లోనే ఉంటూ, ఎక్కడైనా ఏవైనా ఇబ్బందులు తలెత్తినప్పుడు వెంటనే మీ పై అధికారుల దృష్టికి తీసుకువచ్చి త్వరితగతిన సదరు సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలి.పర్యటన ముగిసే వరకు అందరూ అప్రమత్తంగా ఉంటూ ఎవరికీ కేటాయించిన విధులు వారు సక్రమంగా నిర్వర్తించాలి అని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటుగా పార్వతీపురం సబ్ డివిజన్ అధికారి శ్రీమతి అంకిత సురాన, పాలకొండ డిఎస్పీ రాంబాబు, ఏఆర్ డిఎస్పీ థామస్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## స్వీయ నిరంతర సేవకు ప్రతిరూపం

### - సాయి స్ఫూర్తితో సేవలో అగ్రగామి
### :కిడ్నీ వ్యాధిగ్రస్తుడికి రక్తదానం



**గాజువాక, జూన్ 8, మేజర్‌న్యూస్:** విశాఖ ఉక్కు కర్మాగారండి.జి.ఎం. కర్రి శ్రీనివాస్ 55వ సారి అరుదైన O-నెగటివ్ రక్త దానంలి విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌కు చెందిన బ్లాస్ట్ ఫర్నేస్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న డిప్యూటీ జనరల్ మేనేజర్ (ఆపరేషన్స్) కర్రి శ్రీనివాస్ ఆదివారం కిమ్స్ ఐకాన్ ఆసుపత్రిలో భగవాన్ శ్రీ సత్య సాయి బాబా దివ్య కృపతో అరుదైన O-నెగటివ్ రక్తాన్ని 55వ సారి దానం చేసి తన సేవాభావాన్ని చాటారు. అమలాపురానికి చెందిన కొబ్బరి, పూజా సామగ్రి వ్యాపారంలో పనిచేస్తున్న 32 ఏళ్ల పి. దుర్గా నారాయణ అనే యువకుడికి సోమవారం కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ జరగనున్న సందర్భంగా అత్యవసరంగా అవసరమైన రక్తం కోసం కుటుంబ సభ్యులు చేసిన పిలుపును స్వీకరించి, వెంటనే స్పందించి రక్తాన్ని అందించారు. భగవాన్ శ్రీ సత్య సాయిబాబా యొక్క " అందరినీప్రేమించండి అందరినీ సేవించండి" అనే దివ్య సందేశాన్ని జీవన సారంగా ఎంచుకున్న కర్రి శ్రీనివాస్ ఎప్పుడూ అవసరమైనవారికి నిరంతరం సేవ చేస్తూ జీవించ డంలో స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారు.తన సేవా మనోభావం ఒక్క రక్తదా నం మాత్రమే కాకుండా, మానవత్వం మరియు ఆధ్యాత్మిక ధర్మానికి అద్భుత ఉదాహరణ.

## పల్లా సింహాచలం సేవలు చిరస్మరణీయం



**విశాఖపట్నం, జూన్ 8, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు పితృవర్యులు , మాజీ ఎమ్మెల్యే పల్లా సింహాచలం మృతికి 38వార్డు కార్పొరేటర్ గోడి విజయలక్ష్మి, వార్డు అధ్యక్షులు, ఆంధ్ర ప్రదేశ్ విశ్వబ్రా హ్మణ బీసీ సాధికారికత కమిటీ కన్వీనర్ గోడి నరసింహచారి శ్రద్ధాం జలి ఘటిం చారు. శనివారం ఆయన పార్థివ నివాళులర్పించారు. పల్లా శ్రీనివాస రావు కుటుంబ సభ్యులను పరామ ర్శించారు. పల్లా శ్రీనివాసరావు తండ్రి పల్లా సింహాచలం మరణం ఎంతో బాధ కలిగించిందని కార్పొరేటర్ గోడి విజయలక్ష్మి ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ అభ్యున్నతకు, పార్టీ బలోపేతానికి, ప్రజల సంక్షేమానికి పల్లా సింహాచలం చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఆయన ఆరోగ్య స్థితి బాగా లేనప్పటికీ ఇటీవల జరిగిన మహానాడు కార్యక్రమాన్ని టీవీలో వీక్షించారంటే ఆయనకు తెలుగుదేశం పార్టీ పట్ల ఉన్న అంకితభావానికి అద్దం పడుతుందన్నారు. ఆయన లేని లోటు ఎవరు పూడ్చలేనిది అన్నారు. పల్లా సింహాచలం గారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలనివారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని దైవాన్ని ప్రార్థిస్తున్నట్లు గోడి విజయలక్ష్మి నరసింహ చారి దంపతులు తెలిపారు.

## గరుడ వాహనంపై శ్రీనివాసుడు ఊరేగింపు



**కశింకోట, జూన్ 8, మేజర్‌న్యూస్:** కసింకోట లోని శ్రీ వెంకటేశ్వర ధ్యాన మందిరం ఎనిమిదవ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం శ్రీ పద్మావతి అలివేలుమంగా సమేత శ్రీనివాసుడు గరుడ వాహనంపై కసింకోట పురవీధులలో ఊరేగింపు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు, ప్రజలు పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమం జేజేటి రామాచార్యులు, మారుతి, చరణ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

## ఎస్జిటిలకు మాన్యువల్ కౌన్సిలింగ్ నిర్వహించాలి

### - వెబ్ ఆప్షన్ పై ఉపాధ్యాయుల ఆందోళన
### - డిఇఓ కార్యాలయం వద్ద ఉద్రిక్తత




**విశాఖపట్నం, జూన్ 8, మేజర్‌న్యూస్:** ఎస్ జి టి లకు మాన్యువల్ కౌన్సిలింగ్ నిర్వహించాలంటూ ఉపాధ్యాయ సంఘాలు ఆదివారం చేపట్టిన ఆందోళన ఉద్రిక్తంగా మారింది. తమ డిమాండ్ల సాధన కోసం ఉపాధ్యాయులు స్థానిక డీఈఓ కార్యాలయం వద్ద చేపట్టిన ఆందోళనలో అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు, ముఖ్యంగా మహిళ ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం గమనార్హం. గత నెల పాఠశాలల ముఖ్య కార్యదర్శి, పాఠశాలల కమిషనర్ ఉపాధ్యాయ సంఘాలతో చర్చలు జరిపినప్పుడు ఎస్ జి టి లకు మ్యానువల్ పద్ధతిలో కౌన్సిలింగ్ నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. అదే విధంగా కౌన్సిలింగ్ జరుగుతుందని భావించి వచ్చిన ఎస్జీటీలకు అధికారులు షాక్ ఇచ్చారు. ఎస్జీటీలు పెట్టుకోవాలని చెప్పడంతో వారంతా అవాక్కయ్యారు. దీనిపై నిరసన తెలియజేస్తూ కార్యాలయం ముట్టడికి ఉపాధ్యాయ సంఘాలు పిలుపునిచ్చాయి. ఎస్జీటీలు వెబ్ ఆప్షన్ ను పెట్టుకోవద్దంటూ ఉపాధ్యాయ సంఘాలు పిలుపునిచ్చాయి.

## అధికారులు యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

### - జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్



**విశాఖపట్నం, జూన్ 8, మేజర్‌న్యూస్:** విశాఖలో వచ్చేనెల 21న జరగనున్న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రతిఒక్క అధికారి పూర్తి బాధ్యతతో పనిచేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పిలుపునిచ్చారు. ఆదివారం ఉదయం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భారత ప్రధాని భాగస్వామ్యం కానున్నందున ఈ యోగా దినోత్సవం దేశం మొత్తానికి ప్రాతినిధ్యం వహించే విధంగా ఉంటుందని, విశాఖ జిల్లాలో దీన్ని అత్యున్నత స్థాయిలో నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమానికి సుమారు 5 లక్షల మంది ప్రజలు పాల్గొననుండగా, ఆర్కే బీచ్ కాళీమాత టెంపుల్ నుంచి భీమిలి బీచ్ వరకు మరియు విభిన్న స్టేడియంల్లో యోగా ప్రదర్శనలు నిర్వహించనున్నారు. ఇందుకు అనుగుణంగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి, ఏర్పాట్లలో అనుభవాన్ని ప్రతిబింబించాలని అధికారులను ఆదేశించారు. ఈ యోగా కార్యక్రమంలో విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి జిల్లాల నుంచి ప్రజలు భారీగా హాజరుకానుండటంతో, బస్సులను సిద్ధంగా ఉంచాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. వైద్య ఆరోగ్యశాఖ అన్ని రకాల ఔషధ సామగ్రిని సిద్ధంగా ఉంచాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి, ఈ కార్యక్రమాన్ని గిన్నిస్ బుక్ స్థాయిలో చేరేలా కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, వీఎంఆర్డీఏ కమిషనర్ విశ్వనాథన్, డిఆర్ఓ భవానీ శంకర్, ఆర్డీవోలు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## 'డెక్' ప్రారంభానికి ఏర్పాట్లు



**విశాఖపట్నం, జూన్ 8, మేజర్ న్యూస్:** వీఎంఆర్డీఏ నిర్మిస్తున్న ప్రతిష్టాత్మక భవన సముదాయం 'డెక్' భవనాన్ని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదివారం వీఎంఆర్డీఏకమిషనర్ విశ్వనాథన్ తో కలిసి పరిశీలించారు. త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించనున్న ఈ భవనానికి సంబంధించిన అన్ని పనులను వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. భవనం బాహ్యంగా ఆకర్షణీయంగా ఉండేలా మరియు అంతర్భాగంలో అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటన తేదీ ఖరారు అయ్యే నాటికి అన్ని ఏర్పాట్లను పూర్తి చేసి భవనాన్ని ప్రారంభానికి సిద్ధంగా ఉంచాలని కలెక్టర్ అన్నారు. భవనం లోపల అన్ని చిన్నపాటి లోపాలను సైతం గుర్తించి, తగిన చర్యలు తీసుకోవాలని, ప్రజా ప్రాధాన్యత కలిగిన ఈ నిర్మాణాన్ని మరింత ప్రతిష్టాత్మకంగా తీర్చిదిద్దాలి అని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వీఎంఆర్డీఏ ఇంజినీరింగ్ అధికారులు మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నరకాన్ని తలపించే రీతిలో ప్రధాన రహదారులు




### చోద్యం చూస్తున్న ఆర్ అండ్ బి అధికారులు
### అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే బేబినాయన

**బొబ్బిలి, జూన్ 08: మేజర్ న్యూస్:** బొబ్బిలి పట్టణ, నియోజకవర్గం రోడ్లు ప్రజలకు నరకం చూపిస్తున్నాయి..రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ మా బొబ్బిలి రోడ్ల నరక యాతన స్వయంగా చూసి తమకు రోడ్ల విముక్తి కల్పించాలని కొప్పల వెలమ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోల జగన్ విజ్ఞప్తి చేసారు.గత ప్రభుత్వం నిర్లక్ష్యానికి రాష్ట్ర వ్యాప్తంగా గోతులుమయం కాగా, టీడీపీ కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా గడచిన జనవరి సంక్రాంతి నాటికి రోడ్ల గోతులన్నీ పూడ్చమని నిధులు కేటాయించి బాగుచేయగా బొబ్బిలి పట్టణం, నియోజకవర్గం రోడ్లు మాత్రం కనీసం ఒక గోతు కూడా కూడా బాగుచేయకుండా వదిలేయడం వలన ఇక్కడ ప్రజలు ప్రయాణంలో నరకం చూస్తున్నారు. ఈ రోడ్లపై ప్రజలతో పాటు ఎమ్మెల్యే బేబినాయన, మున్సిపల్, ఆర్ &బి ఇతర శాఖల అధికారులు కూడా నిత్యం ప్రయాణం చేసి నరకం చూస్తున్నారు. ఈ రోడ్లు పై నెలకు కనీసం ఒకరు చొప్పున మరణిస్తున్నారు. కానీ ఎమ్మెల్యే, మున్సిపల్, ఆర్&బి అధికారులు పట్టించుకోలేదు. బొబ్బిలి నియోజకవర్గం రోడ్ల దుస్థితిపై ఎమ్మెల్యే బేబినాయన అసెంబ్లీ లో స్పష్టంగా ప్రభుత్వానికి వివరించారు. కానీ ఇంతవరకు రోడ్ల మరమ్మత్తుకు చర్యలు తీసుకోలేదు. ఎమ్మెల్యే కృషి లోపమో, అధికారుల నిర్లక్ష్యంమో కానీ ఒక్క గోతు కూడా కప్పే పని చేయలేదు. అయ్యా లోకేష్ సోమవారం మీరు బొబ్బిలి మీదుగా రోడ్డు మార్గంలో పార్వతీపురం వెళ్ళనున్నారు. మా బొబ్బిలి రోడ్ల దుస్థితిని చూసి వెంటనే నిధులు మంజూరు చేసి మా బొబ్బిలి నియోజకవర్గం ప్రజలకు రోడ్ల నరకం నుంచి విముక్తి కల్పించాలని కొప్పల వెలమ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోల జగన్ విజ్ఞప్తి చేసారు.

## ఏసీఏ జనరల్ బాడీ మీటింగ్‌లో
# కీలక అంశాలు..!

- నోవాటెల్ హోటల్‌లో ఏసీఏ 72వ యాన్యువల్ జనరల్ బాడీ మీటింగ్
- వైజాగ్ స్టేడియంలో ఐదు ఉమెన్స్ క్రికెట్ వరల్డ్ కప్ మ్యాచులు
- త్వరలో వన్డే ఇంటర్నేషన్ మ్యాచ్ వైజాగ్ స్టేడియంలో జరిగే అవకాశం!
- త్వరలో ఏసీఏ ఆధ్వర్యంలో ఏపీఎల్ మ్యాచులు నిర్వహణ
- ఏసీఏ అధ్యక్షుడు కేశినేని శివనాథ్ చిన్ని






**మేజర్ న్యూస్, విశాఖ స్పోర్ట్స్:** ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ 72వ యాన్యువల్ జనరల్ బాడీ మీటింగ్ విజయవాడ లోని నోవాటెల్ లో ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ఏసీఏ అపెక్స్ సభ్యులతో పాటు, డిస్ట్రిక్ క్రికెట్ అసోసియేషన్ ప్రతినిధులు, ఇంటర్నేషనల్ ప్లేయర్స్ పాల్గొన్నారు. జనరల్ బాడీ మీటింగ్ అనంతరం ఏసీఏ అధ్యక్షుడు కేశినేని శివనాథ్, సెక్రటరీ సానా సతీష్, అపెక్స్ సభ్యులతో కలిసి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఏసీఏ అధ్యక్షుడు కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ 72వ యాన్యువల్ జనరల్ బాడీ మీటింగ్ కి ఏసీఏ సభ్యులందరూ హాజరయ్యారన్నారు. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు ఏకగ్రీవంగా ఆమోదించటం జరిగిందన్నారు. ఏసీఏ అధ్యక్షుడిగా తన ఆధ్వర్యంలో జరిగిన మొదటి యాన్యువల్ జనరల్ బాడీ మీటింగ్ చాలా బాగా జరిగిందని ఆనందం వ్యక్తం చేశారు. ఎనిమిది నెలల క్రితం ఎంపికైన ఏసీఏ అపెక్స్ బాడీ ఎన్నికైన దగ్గర నుంచి క్రీడాభివృద్ధి కి కృషి చేస్తోందన్నారు. వైజాగ్ లో ఏసీఏ-వీడీసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ఐపీఎల్ మ్యాచులు జరిగే విధంగా స్టేడియంను కేవలం 45 రోజుల్లో ఆధునీరకరణ పనులు పూర్తి చేశామన్నారు. వైజాగ్ లో నాలుగు ఐపీఎల్ మ్యాచులు కేటాయించాలని కోరగా, సమయభావం వల్ల రెండు మ్యాచులు మాత్రం జరిగాయన్నారు. స్టేడియం ఆధునీకరణ పనులు చూసి బిసిసిఐ ప్రతినిధులు, ఐసిసిఐ చైర్మన్ జైషా కూడా సంతృప్తి వ్యక్తం చేయటంతో పాటు, జైషా బిసిసిఐకి వైజాగ్ స్టేడియంకి మరిన్నీ మ్యాచులు కేటాయించాలని సూచించటం జరిగిందన్నారు. అందుకు అనుగుణంగా వైజాగ్ స్టేడియంలో ఉమెన్ క్రికెట్ వరల్డ్ కప్ మ్యాచులు ఉన్నట్లు తెలిపారు. అదే విధంగా ఇంటర్నేషనల్ వన్డే క్రికెట్ మ్యాచ్ కూడా విశాఖ స్టేడియం వేదిక కాబోతుందని తెలిపారు. ఏసీఏ రాబోయే కాలంలో క్రీడాకారులను తయారు చేయటమే కాకుండా క్రీడాకారులకు అవసరమైన సదుపాయాలు, వసతులు కల్పించి వారిని ప్రోత్సహించటమే ధ్యేయంగా పనిచేయనుందన్నారు. రాష్ట్రంలో క్రికెట్ మ్యాచుల నిర్వహణకు ఇన్ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి చేయాల్సిన అవసరం వుందన్నారు. వైజాగ్ లాంటి మంచి స్టేడియం తయారు చేస్తేనే క్రికెట్ మ్యాచులు జరగటంతోపాటు ఫ్రాంఛైజీలు కూడా ఆసక్తి చూపిస్తాయన్నారు. వైజాగ్ స్టేడియంను మరింతగా రెడీ చేసి మరిన్నీ మ్యాచులు , మరిన్నీ ఫ్రాంఛైజీలు వచ్చే విధంగా కృషి చేస్తామన్నారు.

## శోభాయమానంగా స్వాతి హోమం
### వేదమంత్రాలతో పులకించిన సింహగిరి .. పరవశించిన భక్తజనం




**విశాఖపట్నం, జూన్ 8, మేజర్ న్యూస్:** భక్త జనంతో కోలాహాలంగా మారింది. దక్షిణ భారత దేశంలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న సింహచలం శ్రీవరహా లక్ష్మీనృసింహ స్వామి ఆలయంలో భక్తుల కోలాహాలం నెలకొంది. ఆదివారం సింహగిరి భక్తులతో శోభాయమానంగా నిలిచింది. భక్తుల హరి నామస్మరణతో సింహగిరి పులకరించింది. సింహాద్రినాథుడు జన్మనక్షత్రం స్వాతి పురస్కరించుకుని ప్రత్యక్షంగా పరోక్షంగా 109 జంటలు స్వామివారి స్వాతి హొమాన్ని వీక్షించారు ఆలయ అర్చకులు తెల్లవారుజామునే సింహగిరిపై ప్రభాత ఆరాధానలు పూర్తిచేశారు. తదుపరి సుదర్శన స్వామిని ఆలయ ఉత్తర రాజగోపురం వద్ద గల గ్రౌండ్లో ఏర్పాటుచేసిన ఆస్తాన మండపంలో ఆశీనులను చేసి ఒకవైపు సర్వాభరణాలతో గోవిందరాజు స్వామి,మరోవైపు శ్రీ సుదర్శన చక్ర పెరుమాళ్ ను వేద మంత్రాలతో మృధు మధుర మంగళ వాయిద్యాలు నడుమ శాస్త్రోక్తముగా ఆలయ స్థానాచార్యులు టి పి రాజగోపాల్ ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు శ్రీనివాసాచార్యులు పర్యవేక్షణలో ఆలయ అర్చక స్వాములు కలశారాధన, మండపం, బింభారాధనలు పూర్తి చేశారు. అనంతరం భక్తులచే నృసింహ స్వామి అష్టోత్తర శతనామావళి పూజ చేయించారు. సింహాద్రినాధుడునకు భక్తులు పూజలు గావించారు. ఇక ఆగ్ని ప్రతిష్టాపన, పంచ శుక్తాలు, నృసింహ సుదర్శన మూలమంత్రాలు అవహానం గావించారు. మహా పూర్ణాహుతి పూర్తి చేసి కలశతో ఆలయ ప్రదక్షిణ గావించారు. అందులో పవిత్ర జలాలను భక్తులకు ప్రోక్షణ గావించారు. భక్తులకు వేదపండితుల ఆశీర్వాదం అందజేసి యజ్ఞప్రసాద వితరణ అనంతరం భక్తులంతా సింహాద్రినాథుడు ను దర్శించుకుని సేవించుకున్నారు. ఆలయ ఈవో వేంద్ర త్రినాధరావు భక్తులకు ఎక్కడ ఏ విధమైన అసౌకర్యం కలగకుండా ఉద్యోగులను అప్రమత్తం చేస్తూ స్వామివారి భక్తులకు అన్ని సదుపాయాలు కల్పించారు .

## నేడు జీవీఎంసీలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక



**విశాఖపట్నం, జూన్ 8, మేజర్ న్యూస్:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాల యంలోను, అన్ని జోనల్ కార్యాల యాలలోనూ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం" సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు నిర్వహించబడునని విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, జివిఎంసి ఇన్చార్జి కమిషనర్ ఎమ్ ఎన్.హరేంధిర ప్రసాద్ పత్రికా ప్రకటన ద్వారా ఆదివారం తెలిపారు.నగరంలో పారిశుద్ధ్యం, పట్టణ ప్రణాళిక వి భాగం, మొక్కల విభాగం, రెవి న్యూ, యు సి డి, ఇంజినీరింగ్ మొదలగు జీవీఎంసీ విభాగాలకు సంబంధించిన సమస్యలపై సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యా హ్నం 1.00 గంట వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో నగర ప్రజలు అర్జీల ద్వారా సమస్యలను తెలియ పరుచుకోవచ్చునని నగర ప్రజలకు విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, జివిఎంసి ఇన్చార్జి కమిషనర్ ఎమ్ ఎన్.హరేంధిర ప్రసాద్ తెలియచేశారు.

## నేడు వీఎంఆర్డీలో పీజీఆర్ఎస్ రద్దు

**విశాఖపట్నం, జూన్ 8, మేజర్ న్యూస్:** ఈ నెల 21న జరగుతున్న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం ఏర్పాట్లలో అధికారులంతా నిమగ్నమై ఉన్నందున వీఎంఆర్డీఏ సోమవారం నిర్వహించనున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) రద్దు చేశామని మెట్రోపాలిటన్ కమిషనర్ విశ్వనాథన్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

## సోషల్ మీడియా అతిగా వినియోగంతో చిక్కుల్లో పడకండి : సీఐ చంద్రమౌళి



**పాలకొండ, జూన్ 8, మేజర్ న్యూస్:** సోషల్ మీడియా వేదికగా పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్టు పాలకొండ సీఐ చంద్రమౌళి తెలిపారు. భామిని మండలం సోలికిరి గ్రామానికి చెందిన జామి వెంకటేష్ వృత్తి రీత్యా కార్ డ్రైవర్ గా పనిచేస్తున్నాడు ఖాళీ సమయాల్లో ఇంస్టాగ్రామ్ కు బానిస అయిన నిందితుడు తన స్నేహితుడు పోస్ట్ చేసిన పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ వీడియోకు అత్యంత అమానుష రీతిలో కామెంట్ చేయడంతో ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సంయుక్త కార్యదర్శి అయిన వజ్రగడ రవి కుమార్ ఈనెల రెండవ తేదీన పాలకొండ పోలీసుస్టేషన్లో కంప్లైయింట్ చేసారు. దీనిపై విచారణ చేపట్టిన సీఐ చంద్రమౌళి ఆధ్వర్యంలోని ప్రత్యేక బృందం నిందితుడి ఇంస్టాగ్రామ్ అకౌంట్ ఆధారంగా నిందితుడి ఐపి అడ్రస్ మరియు కాల్ డేటాల ద్వారా విశాఖపట్నం లోని పెందుర్తి ప్రాంతంలో అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేశారు. ఈయనతో పాటు ఎస్సై ప్రయెగా మూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

## సాక్షి ఛానల్‌పై తెలుగు మహిళల ఫిర్యాదు




**పార్వతీపురం, జూన్ 8, మేజర్ న్యూస్ :** అమరావతిపై అసభ్య పదజాలంప్రదర్శించిన సాక్షి ఛానల్ విలేకరులు కొమ్మినేని శ్రీనివాసరావు కృష్ణంరా జులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పార్వతీపురం పోలీస్ స్టేషన్లో స్థానిక తెలుగు మహిళలు ఫిర్యాదు చేశారు పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర ఆదేశాల మేరకు పెద్ద సంఖ్యలో మహిళలు పోలీస్ స్టేషన్ కు చేరుకుని ఫిర్యాదును ఎస్ హెచ్ ఓ కు అందజేసారు అనంతరం మీడియాతో మాట్లాడారు. సాక్షి ఛానల్ చర్చ వేదికలో అమరావతిని వేశ్య రాజధానిగా విమర్శించిన విలేకరి కృష్ణంరాజు తోపాటు ఆ అంశాన్ని ప్రసారం చేసిన సాక్షి ఛానల్ ఆ టీవీ సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు మహిళల పట్ల ఏమాత్రం గౌరవం లేని మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సాక్షి ఛానల్ యజమాని భారతీ రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలని కోరారు క్షమాపణ చెప్పకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వీర మహిళలు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## డీసీసీబీ చైర్మన్ నాగార్జునకు ఎమ్మెల్యే విజయ్‌చంద్ర శుభాకాంక్షలు



**పార్వతీపురం, జూన్ 8, మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్ర సహకార బ్యాంకు అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసిన కిమిడి నాగార్జునకు ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర శుభాకాంక్షలు తెలియజేశారు ఆదివారం విజయనగరంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని నాగార్జున హయాంలో డిసిసిబి అభివృద్ధి చెందాలని రైతులకు మంచి సేవలు అందించాలని ఆకాంక్షించారు అలాగే తెలుగుదేశం కుటుంబ సభ్యులందరికీ అండగా నిలవాలని నాగార్జునకు ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.

## సీతంపేట గ్రంథాలాయాన్ని సందర్శించిన జిల్లా గ్రంథాలయ అధికారి శంకర రావు



**సీతంపేట జూన్ 8 మేజర్ న్యూస్:** సీతంపేట గ్రంధాలా యాన్ని కొత్తగా వచ్చిన జిల్లా గ్రంథాలయ కార్యదర్శి వి వి వి జి.శంకర రావు ఆదివారం గ్రంథాల యం న్ని తనిఖీ చేశారు. గ్రంథాలయం పరిసర ప్రాంతాలు మరియు ముఖ్యంగా ప్రవేశ ద్వారం సరిగా లేకపోవడం దాని వలన కనీసం పాఠకులు రాలేకపోవడం అని అన్నారు. ఇంతకు ముందు రోడ్ కి ఎదురుగా ఉండేది ఇప్పుడు గ్రంథాలయం నకు ఎదురుగా షాపింగ్ కాంప్లెక్స్ కట్టడం వలన ఇబ్బందిగా మారింది అని గ్రంథాలయ అధికారి బబ్బురు గణేష్ బాబు చెప్పారు. కార్యదర్శి గారు సెస్ కోసం పంచాయతీ కార్యాలయం నకు వెళ్లి అడగమని చెప్పారు.




# హామీలు నెరవేరేదెన్నడో?





- **సీఎం హామీలే నీటిమూటలు**
- **లోకేష్‌కు సమస్యలు స్వాగతం**
- **తాగు నీరు లేక పార్వతీపురం మునిపాలిటీ ఇబ్బందులు**
- **ఇప్పటికి ఎటు తేలని డంపింగ్ యార్డ్ సమస్య, దుర్గంధం లో ప్రజలు**

**పార్వతీపురం, జూన్ 08,మేజర్ న్యూస్ :** పార్వతీపురం,కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అయి రెండో ఏడాదిలోకి అడుగు పెట్టినా అభివృద్ధి ప్రకటనలకే పరిమితం అయింది. రోడ్ల గుంతలు పూడ్చుడం, మైనర్,మేజర్ మరమ్మత్తులు నేటికీ పూర్తి కాలేదు. సాక్షాత్తు సీఎం చంద్రబాబు నాయుడు 2025 సంక్రాంతిలోగా రోడ్లు రిపేర్లు పూర్తి చేస్తామని,నిధులు మంజూరు చేశామని ప్రకటించినా నేటికీ అవి అలానే ఉండిపోయాయి. నేడు రాష్ట మంత్రి నారా లోకేష్ ప్రయాణించే వెంకం పేట, చిన బొండపల్లి, ఎం ఆర్ నగరం రోడ్డు కి మోక్షం కలగలేదు. అలాగే పార్వతీపురం మున్సిపాలిటీ లో స్వచ్ఛమైన తాగు నీరు అందించలేకపోతున్నారు. గతి లేక స్థానిక ప్రజలు కలుషిత, బురద నీరే తాగుతున్నారు. అలాగే ఏళ్ళ సమస్య పార్వతీపురం డంపింగ్ యార్డ్ స్టేట్ హైవే రోడ్ ప్రక్కనే స్థానికులు, పాదాచారులు, వాహనదారులు, దుర్గందం భరించలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.స్థానికుల ఇబ్బందులను ప్రభుత్వం,అధికారులు ఎలాగూ పట్టించుకోవడం లేదనే ఆరోపణలు ప్రధాన ప్రతిపక్షం చేస్తున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తోంది. వీటితో పాటు ఈ ప్రాంతం లో బెల్ట్ షాపులు,ఇసుక అక్రమ రవాణా, నాటు సారా తయారీ,ఎరువులు అక్రమ తరలింపు తదితర సమస్యలు లోకేష్ పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు. మరో వైపు స్థానిక ఎమ్మెల్యే తీరు పై అధికార పక్షం తో పాటు అధికారులు,ప్రతి పక్షాలు గుర్రుగా ఉన్నాయి. ఉపాధ్యాయుల అసంతృప్తి మరో వైపు, విద్యారంగ సమస్యలు లోకేష్ కు స్వాగతం పలుకుతున్నాయి. వీటిని ఏ మేరకు లోకేష్ పరిష్కరిస్తారో వేచి చూడాల్సి ఉంది

# డ్వాక్రా మహిళల పిల్లల చదువుకు ప్రభుత్వం భరోసా

- **స్త్రీనిధి ద్వారా 4 శాతం వడ్డీకే రుణాలు**
- **కూటమి ప్రభుత్వం మరో కొత్త పథకానికి రూపకల్పన**
- **ఇప్పటికే మహిళా సంఘాలకు వెలుగు ద్వారా పలు పథకాలు**
- **కేజీ నుంచి పీజీ వరకు ఈ పథకం అమలుకు నిర్ణయం**





**గరుగుబిల్లి, జూన్ 8, మేజర్ న్యూస్:** స్త్రీనిధి ద్వారా ఇంతవరకు డ్వాక్రా సంఘాల సభ్యులు మరింత ఆర్థికం గా అభివృద్ధి చెందాలన్న ఉద్దేశంతో స్త్రీనిధి ద్వారా మంజూరు చేస్తున్న రుణాలను ఇకనుండి డ్వాక్రా మహిళ ల పిల్లల చదువుకు భరోసా కల్పిం చేందుకు కూటమి ప్రభుత్వం కొత్త పథకం అమలుకు రూపకల్పన చేసింది.ఇందుకోసం డ్వాక్రా మహిళ ల పిల్లల చదువుకు భరోసానిచ్చేలా వారి విద్యా వికాసానికి తోడ్పడేందు కు స్త్రీనిధి ద్వారా నాలుగు శాతం వడ్డీకే రుణాలు అందజేయాలని నిర్ణయించింది.ఈనేపథ్యంలో రాష్ట్ర గ్రామీణ పేదరిక నిర్మూలన సొసైటీ సెర్ప్ పరిధిలోని స్త్రీనిధి బ్యాంకు ద్వారా పదివేల రూపాయలు నుంచి గరిష్టంగా లక్ష వరకు లక్ష రూపాయ లు వరకు కొత్తగా రూపొందించిన పథకము ద్వారా మహిళా సంఘాల సభ్యుల పిల్లల చదువు నిమిత్తం రుణాలను అందించనున్నారు.ప్రస్తు తం స్త్రీనిధి ద్వారా డ్వాక్రా మహిళల కు 11 శాతం వడ్డీతో రుణాలను అందజేస్తున్నారు.అయితే మహిళా సంఘాల సభ్యులు తమ పిల్లలను చదివించేందుకు బయట నుండి అప్పులు తెచ్చి ఇబ్బందులకు గుర వుతున్న విషయమును కూటమి ప్రభుత్వం గుర్తించింది.ఈనేపథ్యంలో డ్వాక్రా మహిళల పిల్లల చదువుకు చేయోత నిచ్చేందుకు కొత్త పథకాన్ని అమలుకు శ్రీకారం చుట్టిన రాష్ట్ర గ్రామీణ పేదరిక నిర్మూలన సొసైటీ అధికారులు ప్రతిపాదనలు రూపొం దించి ప్రభుత్వానికి నివేదించారు. కేజీ నుంచి పీజీ వరకు ఈపథకము ను అమలు చేయను న్నారు.ప్రభుత్వ,ప్రైవేటు,పాఠశాలలు విద్యాసం స్థల్లో చదువుతున్న విద్యార్థులకు ఈపథకమును వర్తింప చేయనున్నా రు.స్త్రీనిధి ద్వారా విద్య నిమిత్తం రుణంగా తీసుకునే మొత్తమును పిల్లల చదువుకే వినియోగించాల్సి ఉంది.ఫీజులు చెల్లింపులు,పుస్త కాలు,యూనిఫామ్,తదితర వాటి కొనుగోలు నిమిత్తం వెచ్చించాల్సి ఉంది.స్త్రీనిధి ద్వారా తీసుకున్న రుణముకు సంబంధించి కనిష్టంగా 24 నెలల నుంచి గరిష్టంగా 36 నెలల వరకు చెల్లించే వెసులుబాటును కల్పిస్తారు.కూటమి ప్రభుత్వం డ్వాక్రా మహిళల పిల్లల చదువు నిమిత్తం కొత్తగా రూపొందించిన పథకమును త్వరలోనే అమలు చేయనున్నారు.

## నవ వధూవరులను ఆశీర్వదించిన ప్రభుత్వ విప్ జగదీశ్వరి.



**గుమ్మలక్ష్మీపురం, జూన్ 8, (మేజర్ న్యూస్):** పాలకొండ మండలం, బాసురు గ్రామనికి చెందిన అధికారి వేణుగోపాలరావు కుమార్తె కావ్య, రాంబాబు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి ఆశీర్వదించారు. ఎమ్మెల్యే వెంట మఠ్రాపు పురుషోత్తం నాయుడు, గుల్లిపల్లి సుదర్శన్ రావు, శ్రీరామూర్తి నాయుడు, పి.వెంకట నాయుడు, వేణు, సంతోషి, తదితరులు ఉన్నారు.

## లావణ్యను ఆశీర్వదించిన ఎమ్మెల్యే జగదీశ్వరి



**గుమ్మలక్ష్మీపురం, జూన్ 8 (మేజర్ న్యూస్):** గుమ్మలక్ష్మీపురం మండలం, తాడికొండ గ్రామానికి చెందిన ఎమ్మెల్యే బావగారు అయిన అడ్డాకుల జయబాబు, జయంతి దంపతుల కుమార్తె లావణ్యను ప్రభుత్వ విప్, కురుపాం నియోజకవర్గ శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి, మరియు మాజీ శాసనసభ్యులు నిమ్మక జయరాజులు ఆదివారం ఆశీర్వదించారు. ఎమ్మెల్యే వెంట ఎం ఈ ఓ బి.చంద్రశేఖర్, ఉపాధ్యాయ సంఘం నాయకులు అడ్డాకుల కృష్ణారావు, కే. కామేశ్వరరావు, పి.శంకర్రావు, కాంగ్రెస్ నాయకులు అడ్డాకుల చిన్నారావు, కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

## రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలకు బొబ్బిలి క్రీడాకారులు



**బొబ్బిలి, జూన్ 08: మేజర్ న్యూస్:** ఈనెల 9, 10, 11 తేదీల్లో అనంతపురం జిల్లా తాడిపత్రిలో జరిగే రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలకు బొబ్బిలి పట్టణం నుండి సబ్ జూనియర్ విభాగాల్లో పోటీలు జరుగుతాయని కోచ్ బంకురు ప్రసాద్ తెలిపారు.ఈ పోటీలలో ఎన్. హర్షిత, బి, వరలక్ష్మి క్యాడియట్ విభాగంలో బి భరద్వాజ్, జూనియర్ విభాగాల్లో బి. గౌతమి, పి. సంజన, సోమేశ్ యాదవ్, బి.శివరామకృష్ణ, సీనియర్స్ విభాగంలో కే అభినవ్, వై. కిషోర్ కుమార్, బి. రోహిత్, ఎస్. కిరణ్ పాల్గొంటున్నట్లు బొబ్బిలి టైక్వాండో కోచ్ బంకురు ప్రసాద్ తెలిపారు. ఈ క్రీడాకారులు గత నెల 31వ తేదీన బొబ్బిలి టైక్వాండో క్లబ్ అధ్యక్షులు మరియు ఎమ్మెల్యే శ్రీ బేబీ నాయన సహకారంతో బొబ్బిలిలో జరిగిన జిల్లా స్థాయి ఎంపిక పోటీల్లో ఎంపికై విజయనగరం జిల్లా టైక్వాండో అసోసియేషన్ సెక్రటరీ అయినా సిహెచ్ వేణుగోపాల్ రావు ఆధ్వర్యంలో ఈ రాష్ట్ర స్థాయి టైక్వాండో పోటీల్లో పాల్గొనడం జరుగుతుందని బొబ్బిలి టైక్వాండో కోచ్ ప్రసాద్ తెలిపారు. ఈ టైక్వాండో పోటీల్లో విజయం నీళ్ళు సాధించాలని బొబ్బిలి టైక్వాండో క్లబ్ అధ్యక్షులు శ్రీ బేబీ నాయున ఈ క్రీడాకారులకు అభినందనలు తెలియజేశారు.

## కొల్లి అప్పలనాయుడుకు ఘనంగా సన్మానం




**బాడంగి, జూన్ 8, మేజర్ న్యూస్:** మండలం లోని పూడి వలస గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీరామ అభయ ఆంజనేయ ఆలయం ప్రారంభోత్సవం సందర్భంగా ఆదివారం ఆంజనేయ స్వామి ఆశీస్సులు అందుకోవడానికి దర్శనం నిమిత్తం వెళ్లిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కొప్పుల వెలమ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లి అప్పలనాయుడు కు ఆ గ్రామ సర్పంచ్ మరియు పెద్దలు ఆలయ కమిటీ నెంబర్లు అందరూ కలిసి పదవి స్వీకరించిన తర్వాత మొట్టమొదటిసారిగా గ్రామానికి వచ్చిన సందర్భంగా వారంతా ఆయనకు ఘనంగా సన్మానం చేశారు ఈ సందర్భంగా డైరెక్టర్ కె అప్పలనాయుడు మాట్లాడుతూ ఆంజనేయ స్వామి దీవెనలు స్వీకరించడానికి వచ్చిన తనకు గ్రామస్తులంతా పెద్ద మనసు చేసుకొని తనను ఘనంగా సన్మానం చేసినందుకు పేరుపేరునా ఆయన కృతజ్ఞతలు తెలిపారు ఎమ్మెల్యే బేబీ నాయన బుడా చైర్మన్ తెంటు లక్ష్మి నాయుడు సహాయ సహకారాలతో తన పరిధిలోని పనులు ఏమైనా ఉంటే మండలంలో అన్ని పంచాయతీల్లో నా తప్పనిసరిగా చేసి మండలం అభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తానని ఆయన హామీ ఇచ్చారు ప్రజలంతా క్షేమంగా ఉండాలని ఆంజనేయస్వామిని కోరినట్లు ఆయన తెలిపారు సాయంత్రం విజయనగరం కొప్పుల వెలమ సామాజిక భవనంలో కూడా ఉమ్మడి విజయనగరం జిల్లా కొప్పుల వెలమ సంక్షేమ సంఘం ఆద్వర్యంలో కె. అప్పలనాయుడు ను ఘనంగా సన్మానం చేశారు

## భక్తి భావం పెంపొందించుకోవాలి



**బాడంగి, జూన్ 8, మేజర్ న్యూస్:** బాడంగి మండలంలోని పూడివలస గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీరామ అభయాంజనేయ ఆలయ ప్రారంభోత్సవం, అన్న సమారాధన ఆదివారం నాడు భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో అత్యంత వైభవంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బేబీ నాయన, బుడా చైర్మన్ తెంటు లక్ష్మి నాయుడు లు ముఖ్య అతిథి లుగా హాజరై ఆలయ నిర్మాణానికి చేసిన కృషి అభినందనీయమని పేర్కొన్నారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని భగవంతుని కోరారు భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.అంతేగాక, ఆలయం ద్వారా గ్రామంలో భక్తి భావం పెంపొందించుకోవాలని ఆధ్యాత్మిక స్ఫూర్తి పెంపొందేలా చూడాలని వారు అన్నారు, ఆలయ అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారుఈ కార్యక్రమంలో పలు ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై దర్శన భాగ్యం పొందారు




## మంత్రి లోకేష్ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి: రంజిత్‌కుమార్

**గుమ్మలక్ష్మీపురం, జూన్ 8 (మేజర్ న్యూస్):** నేడు జిల్లాకు వస్తున్న విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ విద్యా రంగంలో నెలకొన్న సమస్యలను పరిస్కారం చేయాలని గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి పాలక రంజిత్ కుమార్ కోరారు. ఈ మేరకు ఆదివారం విలేకరులతో రంజిత్ కుమార్ మాట్లాడుతూ, మన్యం జిల్లా వరుసగా మూడుసార్లు పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచిన జిల్లాకు రెగ్యులర్ డిస్ట్రిక్ట్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్(డీ ఈ ఓ) ను నియమించాలని డిమాండ్ చేసారు.రెండోది జిల్లాలో మరో కీలకమైన పోస్ట్ పార్వతీపురం ఐ టీ డి ఏ కు రెగ్యులర్ డెప్యూటీ డైరెక్టర్ (డి డి) కూడా లేరు. కావున రెగ్యులర్ డి డి ను నియమించాలని కోరారు. అలాగే ఐ డి డి ఏ కార్యాలయం డి డి సెక్షన్లో సూపరింటెండెంట్ కూడా లేరనీ ఆ పోస్ట్ కూడా భర్తీ చేయాలని విజ్ఞప్తి చేసారు. అలాగే మూడో విషయం గిరిజన విద్యా సంస్థల్లో ప్రతీ సంవత్సరం పదుల సంఖ్యలో గిరిజన విద్యార్థులు మృతి చెందు తున్నారనీ ఈ నేపథ్యంలో గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో, గిరిజన కళాశాల వసతి గృహల్లో ఏ ఎన్ ఎమ్ లను నియమించాలని విజ్ఞప్తి చేసారు. అదేవిధంగా పెరుగుతున్న ధరలకు అనుగుణంగా "డైట్ చార్జీలు" పెంచాలనీ,పేద విద్యార్థులకు "పౌష్టికాహారం" అందించాలని, గిరిజన సంక్షేమ వసతి గృహాల్లో కుక్, కమాటి పోస్టులు భర్తీ చేయాలని కోరారు. అలాగే గిరిజన విద్యా సంస్థల్లో పెట్టాలంటున్న ఫేసియల్ రికగ్నిషన్ సిస్టం(ఎఫ్ ఆర్ ఎస్) అటెండెన్స్ ఆలోచన తాత్కాలికంగా వాయిదా వేసి అన్ని రకాల సౌకర్యం అంటే "నెట్ వర్క్ సిగ్నల్, స్టాఫ్ ఏర్పాటు చేసిన తర్వాత అమలు చేయాలని కోరుతున్నామన్నారు. అలాగే మరో సారి వాయిదా వేయకుండా"తల్లికి వందనం" అమలు చేయాలని డిమాండ్ చేసారు. జిల్లాలో ప్రభుత్వ డైట్, బీ ఈ డి, పీజీ, కాలేజీలు, ఐ టీ ఐ లు ఏర్పాటుకు ఆలోచన చేయాలని కోరారు.

## ప్రతిభ అవార్డులకు ఎంపికైన జ్యోతిబా పూలె స్కూల్ విద్యార్థినిలు





**లక్కవరపుకోట, జూన్ 8 (మేజర్ న్యూస్):** మండలంలోని జమ్మదేవి గ్రామ కేంద్రంగా నిర్వహిస్తున్న కొత్తవలస మహాత్మ జ్యోతిబాపూలే బీసీ బాలికల పాఠశాలకు చెందిన విద్యార్థినీలు రాష్ట్ర ప్రభుత్వము విద్యా శాఖ ద్వారా 2024-25 విద్యా సంవత్సరానికి గాను 10వ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రకటించిన ప్రతిభ అవార్డుల్లో ముగ్గురు విద్యార్థులు సైనింగ్ స్టార్ అవార్డ్స్ కి ఎంపిక అయినట్లు ప్రిన్సిపాల్ యూ విజయ్ కుమార్ పాత్రో తెలిపారు కొత్తవలస మండలం పరిధిలో మొత్తం 6 గిరికి రిజెర్వేషన్ కేటగిరి ప్రకారం ప్రభుత్వ ప్రవేట్ పాఠశాల విద్యార్థులను మొత్తం గా కలిపి వీరిలోఉత్తమ మర్క్స్ తెచ్చుకున్న వారికీ ఈ అవార్డు ఇస్తారని అయితే ఒక్క జ్యోతి బా స్కూల్ నుంచి ముగ్గురు ఎంపిక కావడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేసారు ఈ అవార్డ్స్ క్రింద 20 వేలు నగదు మెరిట్ సర్టిఫికెట్ ఇస్తారని అయన అన్నారు ఎంపిక అయిన వారిలో కాకినాడ చరిత శ్రీ గేదెల పూజిత సబ్బవరపు లిఖిత లు వున్నారని ఆయన అన్నారు ఇలాంటి అవార్డ్స్ అందులో ద్వారా విద్యార్థుల కృషితో పాటు ఉపాధ్యాయులకు గుర్తింపు వస్తుందని ఆయన అన్నారు

## వైభవంగా రంగరాయపురం గ్రామ దేవత శ్రీ మరిడి మాంబ ఆలయ వార్షికోత్సవం




**లక్కవరపుకోట, జూన్ 8 (మేజర్ న్యూస్):** మండ లంలోని రంగారాయపురం గ్రామంలో గల గ్రామదేవత శ్రీ మరిడిమాంబ అమ్మవారి ఆలయ వార్షికోత్సవం ఆది వారం ఘనంగా నిర్వహించారు పండితులు తమ్మ జయరామ శాస్త్రి ఆధ్వర్యంలో మాజీ జెడ్పిటిసి కరెడ్ల ఈశ్వరరావు ఆధ్వర్యంలో వార్షికోత్సవ ఏర్పాట్లు నిర్వహించగా ఈశ్వరరావు దంపతులు అలాగే సర్పంచ్ రాములక్ష్మి అప్పన్న దొర దంపతులుపాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ప్రసాద పంపిణీ నిర్వహించారు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి పసుపు కుంకుమలు సమర్పించారు

# గుడిలోవ సర్కారు గెడ్డ ఆక్రమించిన పట్టించుకోని రెవెన్యూ అధికారులు



**ఆనందపురం, జూన్ 8, మేజర్‌న్యూస్:** ఆనందపురం మండలంలో పందలపాక రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్ లో 85 /10 ,11 ను ఆనుకొని ఉన్న గుడిలోవ ప్రభుత్వ గెడ్డవాగును కొందరు వ్యక్తులు కబ్జా చేసి ఆక్రమించడానికి, ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. చెరువులకు ఆనుకొని ఉన్న ప్రభుత్వ గడ్డవాగును కొందరు వ్యక్తులు కబ్జా చేసి , ఇదివరకు ఉన్న దారిని కూడా కనిపించకుండా చేసి ఎవరైనా అడిగిన వారిపై దౌర్జన్యం చేస్తున్నారని ఈ విషయంపై స్థానిక రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసామని సంఘటన స్థలానికి చేరుకున్న రెవిన్యూ అధికారులు పరిశీలన చేస్తామని తెలిపారు. కానీ ఇదివరకు ఉన్నటువంటి నడకదారిని కూడా వదలడం లేదని ఇలాంటి వారి పైన తక్షణమే చర్యలు తీసుకోవాలని స్థానికులు అధికారులను విజ్ఞప్తి చేస్తున్నారు.

# 11 సంవత్సరాల మోడీ ప్రభుత్వం

**- సంకల్ప్ సే సిద్ధీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు**



**అక్కయ్యపాలెం, జూన్ 8, మేజర్‌న్యూస్:** ఉత్తర నియోజకవర్గం బిర్లా జంక్షన్, బొత్స కన్వెన్షన్ లో ఆదివారం విశాఖ పార్లమెంటు అధ్యక్షులు పరుశురామరాజు ఆధ్వర్యంలో జరిగిన 11 సంవత్సరాల మోడీ కార్యశాలలో పాల్గొన్నారు గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారథ్యంలోని ఎన్ డి ఏ ప్రభుత్వం 11 ఏళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, నాయకులకు దిశానిర్దేశం చేశారు. ప్రధాని మోదీ పాలన దేశ సమగ్ర ప్రగతికి అంకితమైంది. జాతీయ భద్రతకు ప్రాధాన్యతనిస్తూ మౌలిక సదుపాయాల అభివృద్ధి, సంక్షేమం, డిజిటల్ పరివర్తన, పేదరిక నిర్మూలన దిశగా సాగింది. దేశం ఆర్థికంగా బలపడింది. నాలుగవ ఆర్థిక శక్తిగా ఎదిగింది. అలాగే ఈ నెల జూన్ 21వ తేదీన మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ విశాఖపట్నం విచ్చేసి ఇంటర్నేషనల్ యోగ కార్యక్రమంలో పాల్గొంటారు. కావున కులాలకి, మతాలకి, పార్టీలకి అతీతంగా నాయకులు కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో విశాఖ ప్రజలు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేస్తారని దిశా నిర్దేశం చేశారు. "సబ్ కా సాథ్ సబ్ కా విశ్వాస్" మంత్రంతో సమ్మిళితమైన, అభివృద్ధి ప్రధానమైన, అవినీతి రహితమైన పాలనను ప్రధాని మోదీ అందిస్తున్నారు. అందుకే ఆయన్ని ప్రపంచం విశ్వ నాయకునిగా కీర్తిస్తోంది. ప్రధానమంత్రి పాలనలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమాన్ని బీజేపీ కార్యకర్తలు, నాయకులు ప్రజల్లోకి తీసుకెళ్లాలి. కేంద్ర ప్రభుత్వ పథకాలను, వాటి ప్రయోజనాలను వివరించాలి. "వికసిత్ భారత్" నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి. ఇందులో భాగంగా జిల్లా అధ్యక్షులు పరశురామరాజు , మాజీ ఎమ్మెల్సీ పీవీఎం మాధవ్, సురేంద్రమోహన్ , పుట్ట గంగయ్య, సుహాసిని ఆనంద్ ,బుద్ద లక్ష్మీనారాయణ, విజయనంద్ రెడ్డి ,కేశవ కాంత్ , నరేంద్ర ప్రకాష్ ,నాగేంద్ర , ధనేష్ , జ్యోతి ,రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ తల్లి గుడి శంకుస్థాపన



**ఆనందపురం, జూన్ 8, మేజర్‌న్యూస్:** మండలంలో పాలవలస గ్రామంలో గ్రామ దేవత ముత్యాలమ్మ తల్లి గుడి ని గ్రామస్తులంతా కలిసి నిర్మించాలని ఆశయంతో ఆదివారం నాడు వేదపురోహితులతో వేదమంత్రాలు నడుమ శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ధర్మకర్త పాలవలస పరదేశి నాయుడు, పూజారి పి. నారాయణ రావు, సర్పంచ్ అచ్చమ్మ, ఎంపీటీసీ రౌతు వెంకటరావు , రౌతు శ్రీను , గణపతి పాలవలస సారధి సర్పంచ్ చందక ఎల్లారావు చందక శ్రీను గురజాన శ్రీను నిమ్మల ఆనంద్ , నాగోతు పెంటారావు , పాలవలస అప్పలనాయుడు, అప్పలనారాయణ, సురేషు, అప్పలరాజు అప్పలనాయుడు ముసలయ్య సతీష్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అమరావతిపై విష ప్రచారం తగదని పోలీసులకు ఫిర్యాదు చేసిన టిడిపి నాయకులు



**ఆనందపురం, జూన్ 8, మేజర్‌న్యూస్:** అమరావతిపై మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి , సాక్షి మీడియా ప్రతినిధులు చేస్తున్న దుష్ప్రచారంపై తెలుగుదేశం పార్టీ నాయకులు, మహిళలు నిరసన తెలియజేసి ఆదివారం ఆనందపురం సిఐ చింత వాసునాయుడు కి ఫిర్యాదు చేశారు. అనంతరం టిడిపి నాయకులు మాటల్లో క్రింది కథనం.. రాష్ట్ర రాజధాని అమరావతిపై కొనసాగుతున్న దుష్ప్రచారానికి సంబంధించి మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి , సాక్షి మీడియా ప్రతినిధులు పై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పౌర సమాజం, మేధావులు, మహిళా సంఘాలు, అనేక ప్రజాసంఘాలు ఈ చర్యలను ఖండిస్తూ స్పందిస్తున్నాయి. అమరావతి శాతవాహనుల యుగానికి చెందిన చారిత్రక ప్రాధాన్యత కలిగిన రాజధాని ప్రాంతమే కాక, ప్రాచీన బౌద్ధ క్షేత్రంగా, బడుగు బలహీన వర్గాల ప్రజలు అధికంగా నివసించే ప్రాంతంగా పరిగణించబడుతోంది. ఇటువంటి ప్రాంతంపై సాక్షి మీడియా వేదికగా జరిగిన చర్చల్లో మహిళలను కించపరిచేలా, బీసీ, ఎస్సీ వర్గాలను అవమానించేలా జర్నలిస్ట్ కృష్ణంరాజు, సాక్షి మీడియా చీఫ్ కే శ్రీనివాసు వ్యాఖ్యలు చేయడాన్ని ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఓ డిబేట్ కార్యక్రమంలో వారు అమరావతిని "వేశ్యల రాజధాని"గా వ్యాఖ్యానించిన ఘటనపై మహిళా సంఘాలు తీవ్రమైన ఆగ్రహాన్ని వ్యక్తం చేశాయి. ఇది కేవలం రాజకీయ వ్యాజ్యం మాత్రమే కాదు, రాష్ట్రంలోని మహిళల గౌరవాన్ని కించపరిచే దారుణ చర్యగా భావిస్తున్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జగన్ రెడ్డి పాలనపై ఇప్పటికే కుంభకోణాలు, అక్రమాలు అనేక ఆరోపణలు వినిపిస్తున్న వేళ, ప్రజాదృష్టిని మళ్లించేందుకు ఇదంతా కావచ్చన్న ఆరోపణలు ప్రజల నుండి వస్తున్నాయి. రాజకీయ స్వార్థం కోసం చారిత్రక, సాంస్కృతిక విలువలను తాకట్టు పెట్టటం తీవ్రంగా ఖండించదగిన విషయం. పౌరసంఘాలు ముఖ్యమంత్రి జగన్ రెడ్డిని రాష్ట్ర ప్రజలకు, మహిళలకు, బీసీ/ఎస్సీ వర్గాలకు క్షమాపణ చెప్పాలంటూ డిమాండ్ చేస్తున్నాయి. అలాగే ఈ వ్యాఖ్యలపై మహిళా కమిషన్, ఎస్సీ కమిషన్, ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో తర్లువాడ సర్పంచ్ బి ఆర్ బి నాయుడు రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షులు వానపల్లి లక్ష్మి ముత్యాలరావు, మాజీ జెడ్పిటిసి బమ్మిడి ఉమ ఎల్ల పాలెం సర్పంచ్ లోడగల రాజేశ్వరి, టి అప్పారావు, బలిరెడ్డి మల్లికార్జునరావు (చంటి), లోడగల వెంకట రావు, చందక శ్రీను, మద్ది శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# గుర్తుతెలియని వ్యక్తులు కారును కాల్చేశారు



**ఆనందపురం, జూన్ 8, మేజర్‌న్యూస్:** ఆనందపురం పోలీస్ స్టేషన్లో పరిధిలో బొద్దపు శ్రీనివాసరావు ఆనందపురం మండలం శొంఠ్యం గ్రామంలో నివసిస్తున్నాడు, అతనికి చెందిన స్థలంలో తన కారును మహేంద్ర ఎక్స్ యు వి 500 కార్ను పార్కింగ్ చేసినాడు. ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు శనివారం రాత్రి సుమారు 11:30 గంటలకు అతను కారు మంటల్లో కాలిపోతుంది అని కొంతమంది వ్యక్తులు అతనికి ఫోన్ చేసి చెప్పగా వెంటనే ఫిర్యాదారుడు ఘటనా స్థలానికి వెళ్లి చూడగా అప్పటికే కారు అంతా కాలిపోయి దట్టమైన పొగ, మంటలు రావడంతో పోలీస్ హెల్ప్ లైన్ 112 నెంబర్ కి, ఫైర్ హెల్ప్ లైన్ 101 చేయగా పోలీస్ వారు, ఫైర్ స్టేషన్ సిబ్బంది వెళ్లి మంటలను అదుపు చేశారని ఈ విషయమే దీనికి సంబంధించిన వ్యక్తులపై తగు చర్య తీసుకో వాలని అతను పోలీస్ స్టేషన్కు వచ్చి రిపోర్ట్ ఇచ్చారు. సిఐ సిహెచ్. వాసునా యుడు ఈ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ఎస్సై . సంతోష్ చేస్తున్నారు.

# పోర్టు స్టేడియంలో ఉత్సాహంగా యోగాంధ్ర వేడుకలు



**అక్కయ్యపాలెం, జూన్ 8, మేజర్‌న్యూస్:** భాగస్వామ్యమైన సీనియర్ సిటిజన్స్, యూసిడీ సభ్యులు, యోగా అసోసియేషన్ ప్రతినిధులు జూన్ 21న విశాఖ వేదికగా జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవ సన్నాహాల్లో భాగంగా ఆదివారం ఉదయం స్థానిక పోర్టు స్టేడియంలో నిర్వహించిన యోగాంధ్ర వేడుకలు ఉత్సాహంగా సాగాయి. వయో వృద్ధులు, విభిన్న ప్రతిభావంతులు, యూసిడీ మహిళలు, విద్యార్థులు, యోగా అసోసియేషన్ ప్రతినిధులు, వివిధ విభాగాల అధికారులు భాగస్వామ్యమయ్యారు. యోగా శిక్షకుల సూచనలకు అనుగుణంగా వివిధ ఆసనాలు వేశారు. ఉదయం 7.00 నుంచి 8.30 గంటల వరకు ఏకధాటిగా సాగిన కార్యక్రమంలో యోగాసనంతో పాటు ఓం శాంతి ఆధ్వర్యంలో ధ్యానం కూడా చేశారు. ఈ క్రమంలో 78 ఏళ్ల వయసు కలిగిన ఉమా మహేశ్వరరావు అనే వృద్ధుడు అత్యంత క్లిష్టమైన ఆసనాలు వేసి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. సభ్యులందరూ కరతాళ ధ్వనులతో ఆయన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా పర్యాటక, ఆయుష్ విభాగం అధికారులు, ఇతర ప్రముఖులు యోగా ఆవశ్యకతను తెలుపుతూ సందేశాన్ని అందించారు. జూన్ 21న విశాఖ వేదికగా జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో స్వచ్ఛందంగా భాగస్వామ్యమై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా పర్యాటక శాఖ అధికారిణి జె. మాధవి, ఆయుష్ విభాగం రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ ఝాన్సీ లక్ష్మీ భాయి, విశ్వనాథ్ స్పోర్ట్స్ క్లబ్ నిర్వాహకుడు కాశీ విశ్వనాథ్, ఎస్.డి.సి. సత్తిబాబు, పౌర సరఫరాల అధికారి భాస్కర్ రావు, జెడ్పీ సీఈవో నారాయణ మూర్తి, యోగా అసోసియేషన్ ప్రతినిధులు, యూసిడీ సభ్యులు, అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చొరవ తోనే తొలగిన అడ్డంకులు




**విశాఖపట్నం, జూన్ 8, మేజర్‌న్యూస్:** సుదీర్ఘకాలంగా నిర్మాణాలకు అనుమతులు ఇవ్వకుండా ఇబ్బందులు పెడు తున్న వీఎంఆర్డీఏ అధికా రులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,మంత్రి లోకేష్ జోక్యంతో అనుమతులు మంజూరు చేసారని విశాఖ టిడిపి పార్లమెంట్ పార్టీ ఉపాధ్యక్షుడు విల్లూరి డాక్టర్ చక్రవర్తి అన్నారు.ఆదివారం సదాశివ నగర్ ప్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రమోటర్, విశాఖ టిడిపి పార్లమెంట్ పార్టీ ఉపాధ్యక్షుడు విల్లూరి డాక్టర్ చక్రవర్తి ఆధ్వర్యంలో రామా టాకీస్ దరి కళ్యాణ మండపంలో సర్వసభ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అసోసియేషన్ సభ్యులందరికీ వీఎంఆర్డీఏ అధికారులు మంజూరు చేసిన ఎల్పీ నంబర్- 1/2024 ధ్రువీకరణ పత్రం,నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ లు అందచేశారు . ఈ సందర్భంగా విల్లూరి మాట్లాడుతూ తమ అసోసియేషన్ సభ్యులందరూ సుదీర్ఘకాలంగా పోరాటం చేశామని, చివరకు ముఖ్యమంత్రి చంద్రబాబు,యువ నాయకుడు,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు తమ సమస్యను వివరించామని తెలిపారు. చంద్రబాబు,లోకేష్ లు వెంటనే స్పందించి వీఎంఆర్డీఏ అధికారులను వివరణ అడిగారని వారి జోక్యంతో అధికారులు వెనువెంటనే తమ సదాశివ నగర్ ప్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులకు భవన నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేస్తూ ఎల్పీ నెంబర్ కేటాయించి, నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ లు అందచేశారన్నారు. ఈ సందర్భంగా తమ అసోసియేషన్ తరపున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,నారా లోకేష్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అన్నివర్గాలకు పారదర్శకంగా పనులు జరుగుతున్నాయని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సదాశివనగర్ ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ప్రభాకర్ శర్మ,పివిఎస్ఎన్ గుప్తా,సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## రైతులకు విత్తనాలు పంపిణీ



**ఆమదాలవలస రూరల్, జూన్ 8, మేజర్‌న్యూస్:** రైతుల సంక్షేమ కోసం ప్రభుత్వం రాయితీపై విత్తనాలను పంపిణీ చేస్తుందని సర్పంచ్ చేపాన సత్తిరాజు అన్నారు. ఆమదాలవలస మండలం కొరపాం రైతు సేవా కేంద్రంలో సబ్సిడీపై రైతులకు వరి విత్తనాలను ఆదివారం పంపిణీ చేశారు. ఖరీఫ్ సీజన్ కు అవసరమైన విత్తనాలను ప్రభుత్వం సరఫరా చేస్తుందని తెలియజేశారు. విత్తనాలు కావలసిన రైతులు తమ భూమి వివరాలతో రైతు సేవా కేంద్రంలో నమోదు చేసుకోవాలని తెలిపారు. రైతు సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వీఏఏ రాజశేఖర్, జీకే వలస మాజీ సర్పంచ్ కోరుకొండ రమణమూర్తి, జనసేన నాయకులు పంచిరెడ్డి శ్రీనివాసరావు, రైతులు పాల్గొన్నారు.

## ఏపీఈఏపీసెట్ లో శ్రీకర్ కశ్యప్ కు 133వ ర్యాంకు



**పలాస, జూన్ 8, మేజర్‌న్యూస్:** పలాస కాశీబుగ్గ పురపాలక సంఘం కాశీబుగ్గకు చెందిన లకినాన శ్రీకర్ కశ్యప్ కు ఆదివారం విడుదల చేసిన ఇంజనీరింగ్, అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ నందు రాష్ట్ర స్థాయి లో 133 వ ర్యాంక్ ని సాధించాడు.ఈయన తల్లిదండ్రులు ఎల్ వెంకటా చలం,శ్రీదేవి ప్రభుత్వ ఉపాద్యాయులు.ఇంటర్మీడియట్ శశి కళాశాల వేలివెన్ను నందు చదివాడు.గతంలో శ్రీకర్ నవోదయ పరీక్షలో జిల్లా స్థాయిలో నాలుగో ర్యాంకు,పాలిటెక్నిక్ పరీక్ష నందు రాష్ట్ర స్థాయిలో 16వ ర్యాంక్ ని సాధించాడు ఈ ర్యాంకు పట్ల శ్రీకర్ కశ్యప్ కు పలువురు అభినందనలు తెలిపారు.

## యోగాంధ్రా లో వృద్ధులకు శిక్షణ



**చింతపల్లి, జూన్ 8, మేజర్‌న్యూస్:** యోగాంధ్ర క్యాంపెయిన్ లో భాగంగా మండల స్థాయిలో వృద్ధులకు యోగ శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు స్థానిక మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి యుఎస్ వి శ్రీనివాసరావు తెలిపారు.ఈ కార్యక్రమము ను స్థానిక ఎంఈఓ ప్రసాద్,తాజంగి పి హెచ్ సి వైద్యాధికారి డాక్టర్ ఉదయ సందీప్ లతో కలసి యోగాంధ్రా కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు ఆదివారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరము లో నిర్వహించిన ఈ కార్యక్ర మమునకు మాస్టర్ ట్రైనర్ ఆమని రాజా ఆధ్వర్యంలో 72 మంది వృద్ధులకు యోగా శిక్షణ ను ఇచ్చినట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు.ఈ కార్యక్రమము లో వ్యాయామ ఉపాధ్యా యులు, వృద్ధులు తదితరులు పాల్గొన్నారని ఆయన తెలిపారు..

## 9న యోగా ర్యాలీకి కలెక్టర్ పిలుపు



**శ్రీకాకుళం, జూన్ 8, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 9న జిల్లా, డివిజన్, మండల, గ్రామ స్థాయిలలో యోగా ర్యాలీలు నిర్వహించాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశాలు జారీ చేశారు. జిల్లా అన్ని శాఖల అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, పౌరులకు ఈ ర్యాలీలో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ జూన్ 9న ఉదయం 7 గంటల నుంచి ర్యాలీలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో ర్యాలీ శ్రీకాకుళం ప్రభుత్వ డిగ్రీ కళాశాల (పురుషుల) నుండి ప్రారంభమవుతుందని, అందులో జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, పౌరులు పాల్గొంటారని తెలిపారు. గ్రామ/వార్డు స్థాయిలో సచివాలయ సిబ్బందితో కలిసి ప్రజల భాగస్వామ్యంతో ర్యాలీ నిర్వహించాలని తహసీల్దార్లకు, ఎంపీడీఓలకు కలెక్టర్ ఆదేశించారు. ట్రాఫిక్ నియంత్రణ కోసం పోలీస్ శాఖను, ప్రథమ చికిత్స, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లతో వైద్య సిబ్బంది ఏర్పాటు చేయాలని డీఎంహెచ్ఓను ఆదేశించారు. క్యాంపెయిన్‌ను విజయవంతం చేయడానికి ఏపీ ఎస్ డి సి స్కిల్ డెవలప్‌మెంట్ అధికారులు, సెట్‌శ్రీ మేనేజర్, ఆయుష్ శాఖ అధికారుల సమన్వయంతో అవసరమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. యోగా శిక్షకుల కోసం ఆయుష్ శాఖ సహకారం తీసుకోవాలని పేర్కొన్నారు.

## దివ్యాంగులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది

### శాసనసభ్యులు గొండు. శంకర్



**శ్రీకాకుళం, జూన్ 8, మేజర్‌న్యూస్:** దివ్యాంగులకు కూటమి ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని, శాసనసభ్యులు గొండు. శంకర్ అన్నారు. స్థానిక విశాఖ కోలనీ పార్టీ కార్యక్రమంలో పారా స్పోర్ట్స్ చైతన్య యాత్ర గోడపత్రికను ఆవిష్కరించి మాట్లాడుతూ పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో జరగనున్న పారా స్పోర్ట్స్ చైతన్య యాత్రను అందరూ సద్వినియోగం చేసుకోవాలని, కూటమి ప్రభుత్వం స్పోర్ట్స్ పాలసీలో పారా క్రీడాకారులకు అందిస్తున్న సువర్ణావకాశమని, ఇప్పటికే పించను నాలుగువేల రూపాయల నుండి, ఆరువేల రూపాయలకు కూటమి ప్రభుత్వం పెంచి అండగా నిలిచిందని గుర్తుచేశారు. క్రీడలలో వికలాంగులు అత్యంత ప్రతిభకనబరిచిన వారికి ప్రభుత్వ కొలువులో వెసులుబాటు కల్పిస్తుందని, అందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా. చంద్ర బాబు నాయుడు, మంత్రినారా.లోకేష్ , ఉపముఖ్యమంత్రి కొణిదెల. పవన్ కళ్యాణ్, క్రీడా శాఖ మంత్రి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించారన్నారు. కృషి, పట్టుదల, ఉండాలే గానీ మనిషి సాధించలేనిది ఏదీ లేదని, ప్రతి క్రీడాకారుడు అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. పారా స్పోర్ట్స్ క్రీడాకారులు ఉన్నత శిఖరాలకు అందుకోవాలని, తమలో లోపాన్నీ పక్కన పెట్టి పట్టుదలతో శ్రమించి మరిన్ని ఉన్నత శిఖరాలు చేరేలా కృషి చేయాలన్నారు. పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో జరగనున్న పారా స్పోర్ట్స్ చైతన్య యాత్రను విజయవంతం చెయ్యాలని, ఈ సందర్భంగా కమిటీ సబ్యులకు ప్రత్యేక ధన్యవాదాలన్నారు. ఈ కార్యక్రమంలో పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ కమిటీ సభ్యులబృందం, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, పారా క్రీడాకారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేసే యత్నం

### - ఎస్ఎంసీలు తీర్మానం ఇస్తే న్యాయపోరాటం చేసి పునరుద్ధరిస్తాం

### -మీడియా సమావేశంలో వైకాపా నియోజకవర్గ ఇన్చార్జ్ చింతాడ రవికుమార్



**ఆమదాలవలస, జూన్ 8, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ పాఠశాల విద్యను నిర్వీర్యం చేసే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందని అందులో భాగంగానే యూపీ స్కూల్ లను స్థాయి తగ్గించి ప్రైమరీ స్కూల్ గా మార్చుతున్నారని ఆముదాలవలస నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ చింతాడ రవికుమార్ ఆరోపించారు. ఆముదాలవలస పట్టణంలో పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడా లేని విధంగా ప్రైమరీ పాఠశాలలను, ఫౌండేషన్ పాఠశాలలగా స్థాయి తగ్గించారని విమర్శించారు. నియోజకవర్గంలో 22 అప్పర్ ప్రైమరీ పాఠశాలలు ఉంటే వాటిలో 20 యూపీ స్కూల్ లను ప్రైమరీ పాఠశాలల మార్చడం వెనుక రహస్య ఒప్పందం ఏమిటో బయట పెట్టాలన్నారు. ప్రైవేట్ విద్యను బలోపేతం చేసే దిశగా చైతన్య, నారాయణలకు ఎంతకు అమ్ముడు పోయారో ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు. పేదవారు అంటే గిట్టని చంద్రబాబు జాతీయ విద్యా విధానానికి తూట్లు పొడిచే విధంగా చర్యలు చేపట్టారని విమర్శించారు. కేవలం ప్రభుత్వ పాఠశాలలను స్థాయి తగ్గించి ఆ గ్రామంలో ఉన్న విద్యార్థులను ప్రైవేటు పాఠశాలలకు తరలించే పనిలో ఉన్నారని అన్నారు. ఈ విధానంపై తల్లిదండ్రులు ఎస్ఎంసి కార్యవర్గం స్థాయి తగ్గించిన పాఠశాలల నుండి తీర్మానాలని అందజేస్తే న్యాయ పోరాటం చేసి వాటిని మరల యధా స్థానంలో చేసేందుకు చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. పేదవారు చదువుకునే ప్రభుత్వ విద్యకు అందరూ సహకరిస్తే న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను తగ్గించి తల్లికి వందనాన్ని కొందరికి అందించే విధానాన్ని అవలంబించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని ఆరోపించారు. ఇప్పటికైనా తల్లిదండ్రులు ఈ విద్యా సంవత్సరాన్ని పాఠశాల స్థాయి తగ్గించేందుకు నిరాకరిస్తూ ప్రభుత్వంపై న్యాయపోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. జాతీయ విద్యా విధానానికి తూట్లు పొడిచే విధంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఆరోపించారు. ప్రైవేట్ విధానాన్ని బోలోపేతం చేసేందుకే ఇటువంటి చర్యలు అని అన్నారు. ఎమ్మెల్యే చర్యలు కారణంగా 20 యూపీ స్కూల్లు స్థాయి తగ్గి ప్రైమరీ మోడల్ ప్రైమరీ పాఠశాలలుగా అవతరించనున్నాయి. 2020లో జాతీయ విద్యా విధానంలో భాగంగా 14 తరగతిలను ఒకే విధానములోకి తెచ్చి విద్యను బలోపేతం చేసే దిశగా జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తే అందుకు భిన్నంగా కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. నాడు- నేడులో భాగంగా పాఠశాల మౌలిక వసతులు పెంపొందించి కార్పొరేట్ స్థాయి విద్యా విధానం ప్రభుత్వ పాఠశాలలో ఉందని, పేద విద్యార్థులకు తెలియజేసిన ఘనత గత ప్రభుత్వాన్నిదని తెలిపారు.వ్యవహరిస్తుంటే స్థానిక ఎమ్మెల్యే ఆ విధానాలకు వత్తాసు పలుకుతున్నారని అన్నారు. ప్రైమరీ పాఠశాలలుగా స్థాయి తగ్గిన పాఠశాల కమిటీ చైర్మన్ లు తీర్మానాన్ని అందిస్తే న్యాయపోరాటం చేస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో వైసిపి నాయకులు గురుగుబెల్లి శ్రీనివాసరావు, దుంపల శ్యామలరావు, పొన్నాడ చిన్నారావు, కూన రామకృష్ణ, దన్నాన అజయ్ తదితరులు ఉన్నారు.

## ఏపీ ఎంసెట్ లో వినయ్ కుమార్ కు 535 వ ర్యాంక్



**సంతబొమ్మాళి, జూన్ 8, మేజర్‌న్యూస్:** మండలం లో బోరుభద్ర కు చెందిన మణిపాత్రుని.వినయ్ కుమార్ కు ఏపీ ఎంసెట్ ఇంజినీరింగ్ విభాగంలో రాష్ట్ర స్థాయి లో 535 వ ర్యాంక్ సాధించాడు.ఆదివారం సాయంత్రం జేఎన్టీయూ కాకినాడ ఫలితాలు విడుదల చేసారు.వినయ్ కుమార్ ఐఐటీ ప్రవేశాలు కు నిర్వహించిన జేఈఈ అడ్వాన్స్ లో కూడా ఆలిండియా ఓపెన్ కేటగిరీ లో 9900 ర్యాంక్ ఈ డబ్ల్యూ ఎస్ విభాగంలో 1224 ర్యాంక్ సాధించాడు.వినయ్ కుమార్ తండ్రి శ్రీనివాస్ ఆంధ్రజ్యోతి విలేకరి గా పనిచేస్తుండగా తల్లి సునీత గృహిణి. తన తాత రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మణిపాత్రుని నరసింహ మూర్తి ఆదర్శం తో ఈ ర్యాంక్ సాదించానని వినయ్ కుమార్ తెలిపాడు.

## త్రాగునీటి వనరులను పరిరక్షించుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది



**చింతపల్లి, జూన్ 8, మేజర్‌న్యూస్:** రక్షిత త్రాగునీటి వనరులను పరిరక్షించు కోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గ్రామీణ నీటిపారుదల శాఖ ఏఈ గడుతూరి స్వర్ణలత, చౌడుపల్లి సర్పంచ్ గెమ్మెల లలిత అన్నారు. పంచాయతీ పరిధిలోని పుల్లల మామిడి గ్రామంలో శనివారం వెలుగులో కి వచ్చిన బావిలో మృత శునకం కారణంగా త్రాగునీటి దుర్వాసన నేపద్యంలో అప్రమత్తమైన అధికారులు బావిలోని మృత శునకాన్ని తొలగించారు. అదే క్రమంలో బావిలోని నీటిని తోడించి మరలా వచ్చే నీటిని శుద్ధి చేసేందుకు చర్యలు చేపట్టారు. అంతవరకు గ్రామంలో ప్రజలకు ట్యాంకర్ల ద్వారా నీటిని అందించేందుకు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా ఆదివారం సర్పంచ్ లలిత, వైకాపా సీనియర్ నాయకుడు సింహాచలం లతో కలిసి పుల్లల మామిడి గ్రామాన్ని సందర్శించిన గ్రామీణ నీటిపారుదల శాఖ ఏఈ స్వర్ణలత గ్రామస్తులకు నీటి లభ్యత, అవసరతలపై అవగాహన కల్పించి, కౌన్సి లింగ్ ఇచ్చారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ త్రాగునీటి వనరులు అంతంత మాత్రంగా ఉన్న మన్యంలో ఉన్న త్రాగు నీటి బావులలో వ్యర్ధాలు వేసి కలుషితం చేసుకోవడం వలన డయేరి యా వంటి ప్రమాద భరిత రుగ్మతలు ప్రభలే ప్రమాదం ఉందన్నారు. ఈ గ్రామంలో బావి రూపంలో పుష్కలంగా త్రాగునీరు ఉన్నప్పటికీ వ్యర్థా లు వేయడం వలన నీరు కలుషితం అయిందని, దీని వలన అవి త్రాగిన వారంతా రుగ్మతల బారిన పడకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ నుండి గ్రామస్తులకు ట్యాంకు ల ద్వారా నీటిని సరఫరా చేశారు. బావి నీరు శుద్ధి అయ్యే వరకు ట్యాంకుల ద్వారా త్రాగునీరు సరఫరా చేస్తామని సర్పంచ్ లలిత, సింహాచలం దంపతులు తెలిపారు. నీటిని కాచి చల్లార్చి తాగాలని గ్రామీణ నీటిపా రుదల శాఖ ఏఈ స్వర్ణలత సూచించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు గ్రామానికి నీటి సౌకర్యం కల్పించాలని, గ్రామంలో ట్యాంక్ నిర్మించి సమీపంలోని టేకుల వీధి గ్రామం నుంచి పైప్ లైన్ వేసి రక్షిత త్రాగునీరు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎండీయూ వాహనాల ద్వారా నిత్యవసర సరుకులు పంపిణీకి పునరాలోచన చేయండి



**చింతపల్లి, జూన్ 8, మేజర్‌న్యూస్:** రేషన్ లబ్ధిదారులకు వైకాపా ప్రభుత్వంలో అమలు పరచిన ఎండియు వాహనాల ద్వారానే నిత్యవసర సరుకుల పంపిణీకి కూటమి ప్రభుత్వం పునరాలోచన చేయాలని చౌటుపల్లి సర్పంచ్ గెమ్మెల లలిత అన్నారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఎండియు వాహనాల ద్వారా ఇంటింటికి రేషన్ అందించే విధానం అత్యద్భుతంగా జరిగింద న్నారు. అటువంటి పథకాన్ని తొలగించి కూటమి ప్రభుత్వం డిఆర్ డిపోల ద్వారా నిత్య వసర సరుకులు పంపిణీ చేసేందుకు నిర్ణయం తీసు కోవడం వలన రేషన్ లబ్ధిదా రులు ఇబ్బందులు ఎదుర్కొం టున్నారన్నారు. కిలోమీటర్ల దూరం నుంచి డి ఆర్ డిపోల కు వచ్చి నిత్యవసర సరుకులు తీసుకుని/మోసుకుని వెళ్లడం కష్టంతో కూడుకున్న పని అని కూటమి ప్రభుత్వం గుర్తించాల న్నారు. . ఇటువంటి ఎన్నో సమస్యలు ఉన్నందున కూటమి ప్రభుత్వం పునరా లోచన చేసి ఎండియు వాహనాల ద్వారానే నిత్యవసర సరుకులు ఇంటింటికీ పంపిణీ చేసే కార్యక్రమాన్ని కొనసా గించాలని ఈ సందర్భంగా ఆమె కోరారు.

## ఎంసెట్ లో 711 ర్యాంకు సాధించిన సాయిసిద్ధార్థ



**గరుగుబిల్లి, జూన్ 8, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం ఆదివారం విడుదల చేసిన ఎంసెట్ ఫలితాలలో పెదిరెడ్ల సాయి సిద్ధార్థ 711 ర్యాంకు సాధించారు. మండల కేంద్రంలోని వెలుగు కార్యా లయంలో అసిస్టెంట్ ప్రాజెక్టు మేనే జర్ గా పనిచేస్తున్న పెదిరెడ్ల అప్పల నాయుడు కుమారుడు పెదిరెడ్ల సాయిసిద్ధార్థ ఎంసెట్ లో 711 ర్యాంకు సాధించడం జరిగింది. విశాఖపట్నంలోని ప్రైవేట్ కళాశాల లో ఇంటర్మీడియట్ చదువుకున్న పెదిరెడ్ల సాయిసిద్ధార్థ ఇంజనీరింగ్ లో ప్రవేశం నిమిత్తం ఇటీవల ప్రభు త్వం నిర్వహించిన ఎంసెట్ పరీక్ష రాయడం జరిగింది. ఈమేరకు ఆది వారం నాడు విడుదల చేసిన ఎంసెట్ ఫలితాలలో సాయిసిద్ధార్థ 711 ర్యాంకు సాధించడం పట్ల వెలుగు కార్యాలయం సిబ్బంది చందాన తిరుపతిరావు, బొంగు రామినాయు డు,తోయక చంద్రమోహన్,మరియ దాసు, కొప్పర రమేష్ తోపాటు వెలుగు వివోఏలు వావిలపల్లి స్వాతి, ఇజ్జురోతు గౌరీ, గొట్టాపు జ్యోతి, బొబ్బిలి జ్యోతి,పిల్లి విజయ, తదితరులు అభినందించారు.

## విద్యార్థులు ఒత్తిడిని దూరం చేసే బ్లూమింగ్ స్టార్ పాఠశాల అవసరం

**భీమిలి మాజీ ఏం. పి. పి. యరబాల కృష్ణవేణి**



**భీమునిపట్నం, జూన్ 7, మేజర్‌న్యూస్:** విద్యార్థులు మానసిక ఒత్తిడికి దూరంగా విద్యతో సమానంగా క్రీడలకు ప్రాధాన్యత కలిపిస్తూ నూతన తరహాలో బ్లూమింగ్ స్టార్ పాఠశాల అవసరమని భీమిలి మాజీ ఎంపీపీ ఎరబాల కృష్ణవేణి అన్నారు. ఆదివారం భీమిలి బ్యాంక్ కాలనీలో బ్లూమింగ్ స్టార్ పాఠశాల ను ప్రారంభించారు. పాఠశాల డైరెక్టర్ సుకుమార్ అధ్యక్షతన జరిగిన ప్రారంభ సభలో కృష్ణవేణి మాట్లాడుతూ విద్యార్థి సంపూర్ణ అభివృద్ధి సాధించే బోధన అవసరమని బ్లూమింగ్ స్టార్ కొత్త పందాలు ప్రారంభించారన్నారు. టి. డి. పి. రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు మాట్లాడుతూ విద్యార్థులు చిన్న క్లాస్ నుండి వారిలో క్రీడలు పట్ల ప్రోత్సహించే విధానంలో అతిపెద్ద క్రీడా మైదానం కనిపించి అన్ని రకాల క్రీడల్లో మంచి శిక్షకులతో బ్లూమింగ్ స్టార్ ఇతర పాఠశాలకు ఆదర్శంగా నిలుస్తుంది అన్నారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ సమ్మిడి శ్రీనివాసరావు, జనసేన గుడివాడ కిరణ్, కంటుభూక్త ముత్యాలరావు, ప్రిన్సిపాల్ రాజరాజేశ్వరి, ఎల్. ఐ. సి. హౌసింగ్ విభాగం డివిజనల్ మేనేజర్ పాఠశాల చైర్మన్ రామకృష్ణ రావు, ఎచ్చర్లహరి పాల్గొన్నారు.

## చిన్నారుల మృతి బాధాకరం: ఎమ్మెల్యే



**అరకులోయ, జూన్ 8, మేజర్‌న్యూస్:** డుంబ్రిగుడ మండలంలోని గుంటసీమ గ్రామ సమీప చెరువులో గిరిజన చిన్నారులు ఈతకు వెళ్లి మృతి చెందడం బాధాకరమని అరకులోయ నియోజకవర్గ శాసనసభ్యుడు రేగం.మత్స్యలింగం విచారం వ్యక్తం చేశారు.శవ పరీక్ష కోసం స్థానిక వైద్య విధాన పరిషత్ ఏరియా ఆసుపత్రిలో భద్రపరిచిన గిరిజన పిల్లల మృతదేహాల వద్దకు చేరిన శాసనసభ్యుడు ఆచిన్నారుల మృతదేహాలను చూసి కన్నీటి పర్యంతమయ్యారు.బిల్లా పుట్టు,గంగ వలస గ్రామాలకు చెందిన చిన్నారులు చెరువులో ప్రమాదవశాత్తు ప్రాణాలను పోగొట్టుకోవడాన్ని తాను జీర్ణించుకోలేకపోతున్నానని ఆయన చెప్పారు. విద్యనభ్యసిస్తున్న గిరిజన పిల్లలు వేసవి సెలవుల్లో గ్రామాలకు వచ్చి సరదాగా ఈతకు వెళ్లి చెరువులో ఇలా ప్రమాదానికి గురై మరణించడం విచారకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఎంతో భవిష్యత్తు కలిగిన గిరిజన పిల్లలు మృతి చెందడం వారి కుటుంబ సభ్యులకు తీరనిలోటని రేగం. మత్స్యలింగం పేర్కొన్నారు.

## స్నేహితుని కుమారునికి లాప్టాప్ అందజేత



**భీమునిపట్నం, జూన్ 7, మేజర్‌న్యూస్:** ఫ్రెండ్స్ అసోసియేషన్ భీమిలి (ఫాబ్), భీమిలి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 86-88 ఇంటర్మీడియట్ సైన్స్ బ్యాచ్ లోని కొంతమంది స్నేహితులు కలసి ఇంజనీరింగ్ చదువుతున్న ఎర్నింటి పునీత్ కు లాప్టాప్ ను అందజేశారు. తమతో చదువుకున్న ఎర్నింటి అచ్యుతరావు ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే అవడంతో, ఇంజనీరింగ్ చదువుతున్న అతని కుమారునికి కంప్యూటర్ అవసరమని తెలియడంతో స్నేహితులు తక్షణమే స్పందించి అతనికి అవసరమైన లాప్టాప్ ను కొనుగోలు చేసి ఇచ్చారు. తనకు లాప్టాప్ అందజేసిన ఫ్రెండ్స్ అసోసియేషన్ భీమిలి మరియు తన తండ్రి స్నేహితులకు పునీత్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫాబ్ ప్రతినిధులు కాళ్ళ సన్నీ, గుగ్గిళ్ళ సాయి, మారోజు గోపి, పెంటపల్లి దేవానంద్, కట్టమూరి అశోక్, కట్టమూరి రమణరావు, విజ్జపు సత్యనారాయణ, కె. నరేంద్ర కుమార్, చుండూరి సూర్యనారాయణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి మహిళలు పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై ఫిర్యాదు



**భీమునిపట్నం, జూన్ 7, మేజర్‌న్యూస్:** సాక్షి ఛానల్ ఇంటర్వ్యూలో ఒక వ్యక్తి అమరావతి మహిళలందరినీ వేశ్యలు అన్నందుకు గాను ఆదివారం భీమునిపట్నం పోలీస్ స్టేషన్లో 1,2,3 వార్డులు నుండి మహిళలు వచ్చి భీమిలి నియోజకవర్గ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు స్టేషన్లో కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. 2వ వార్డు కార్పొరేటర్ గాడు చిన్నికుమారి లక్ష్మి మాట్లాడుతూ మహిళల పట్ల అసభ్య పద జాలంతో మాట్లాడటం చాలా దారుణమని అలాంటి వారిని శిక్షించాలని పోలీసులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మహిళలు మరియు నాయకులు గాడు అప్పలనాయుడు, గోలగాని నరేంద్ర, గాడు సన్యాసి నాయుడు, తమ్మిన సూరిబాబు, కోప్పల కృష్ణ,కనకల అప్పలనాయుడు, జీరు సత్యం, చేట్ల గురుమూర్తి రెడ్డి, సన్యాసిరావు, ఊళ్ళదుర్గారావు, జీరు చిన్న సత్యం, పోలిరాజు, అప్పలరెడ్డి, నీలాపు త్రినాద్, జీరు ఈశ్వరరావు, బర్ల రాయలు, నేదూరి చంద్రారెడ్డి,షైక్ ఇస్మాయిల్, జనసేన నాయకులు శంకర్ రెడ్డి పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజన్ కు యోగ, మెడికల్ క్యాంపు



**నర్సీపట్నం, జూన్ 8, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర -2025 కార్యక్రమంలో భాగంగా నర్సీపట్నం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ జంపా సురేంద్ర అధ్యక్షతన ఆదివారం ఉదయం స్థానిక శారదా నగర్ నలంద పాఠశాల ప్రాంగణములో సీనియర్ సీనియర్ సిటిజన్స్ కు యోగా మరియు మెడికల్ క్యాంపు నిర్వహించినట్లు కమిషనర్ జె సురేంద్ర తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగ కార్యక్రమం ప్రతి ఒక్కరు సద్వినిగం చేసుకోవాలని ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో ఉండాలని యోగా చేస్తే కలిగే ప్రయోజనాలు తెలిపారు సీనియర్ సిటిజన్ కు ప్రశాంతత చాలా అవసరం అని అన్ని రోగాలకూ కారణమూ.. "మనస్సే అన్ని రోగాల విరుగుడు కు. "మనస్సే" ప్రతి ఒక్కరూ యోగాను చేయాలని కోరారు. అనుభవజ్ఞులైన యోగ నిర్వాహకులచే ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీనియర్ సిటిజన్స్ ఉదయం 6 గంటలకే చేరుకొని యోగా సాధన నేర్చుకోవడానికి ఉత్సాహం చూపించారు..

## పల్లెనిద్ర కార్యక్రమం అమలుపై సమావేశం



**అనకాపల్లి ప్రతినిధి, జూన్ 8, మేజర్‌న్యూస్:** స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో మాజీమంత్రి, శాసనసభ్యులుకొణతాల రామకృష్ణ అధ్యక్షతన పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించాలని ప్రత్యేక సమావేశం ను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొణతాల మాట్లాడుతూ మొదటిసారిగా నియోజకవర్గంలో పల్లెనిద్ర కార్యక్రమానికి కశింకోట మండలం సోమవరం గ్రామాన్ని మోడల్ గ్రామంగా ఎంపిక చేసే తేదీ 10,11 జూన్ నెలలో అన్ని శాఖ లకు సంబందించిన ప్రభుత్వ అధికారులతో 2 రోజుల పాటు ప్రభుత్వ పథకాల నిర్వహణ పై అవగాహన అలాగే వాటికీ గ్రామ ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావడం అంశాలపై సమావేశాలు ఉంటాయని తెలిపారు. అలాగే గ్రామంలో ఉదయం యోగాబ్యాసంతో కార్యక్రమం ప్రారంభం చేసే ప్రకృతి వైద్యం, మానవ జీవన ఆహారపు అలవాట్లపై ఒక గంట పాటు సదస్సు, గ్రామంలో పచ్చదనం పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు, యువతకు క్రీడలు పోటీలు, మహిళలకు క్రీడలు మరియు ముగ్గుల పోటీలు, సంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం అలాగే గ్రామాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేసేందుకు తగిన అన్ని కార్యక్రమలను అక్కడ నిర్వహిస్తామని తెలిపారు, ఇందుకు అందరు సమిష్టిగా కృషి చేసే అక్కడ జరుగుతున్న విధానాన్ని పరిశీలించి తదుపరి వారి వారి గ్రామాలలో ఈ కార్యక్రమల నిర్వహణకి ప్రణాళిక రూపాకల్పన చేయాలనీ సమావేశంలో పాల్గొన్న వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## షైనింగ్ స్టార్స్ అవార్డు విద్యార్థులకు సన్మానం

### - విద్యార్థులకు ఫైల్ అందించిన ఎమ్మెల్యే బండారు



**దేవరాపల్లి, జూన్ 8, మేజర్‌న్యూస్:** పదో తరగతి ఫలితాల్లో అధిక మార్కులు సాధించిన వారిని షైనింగ్ స్టార్సు అవార్డుకి ఎంపిక చేసింది. ఈ అవార్డుకి దేవరాపల్లి మండలం నుంచి గుంపాన ఉదయ్ కుమార్, మురకుతి దేవానంద్, చెరుకూరి మౌనిష శ్రీనాథ జయకృష్ణ, పెంట జయశ్యాం కుమార్, బి. హర్షిత ఎంపికయ్యారు. వారిని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి శాలువాలతో ఆదివారం ఘనంగా సత్కరించారు. అనంతరం ముషిడిపల్లికి చెందిన కీ.శే డబ్బారు సన్యాసయ్య, అప్పల నరసమ్మ దంపతుల జ్ఞాపకార్థం వారి కుటుంసభ్యులు సమకూర్చిన ప్రోత్సాహక బహుమతుల్ని విద్యార్థులకు అందజేశారు. కాగా కె. కోటపాడు మండలం నుంచి ఈ అవార్డులు పొందడానికి సత్యవరపు సాహితి, కొట్యాడ భవాని, పొన్నగంటి జశ్వంత్, జాగరపు దుర్గా హేమని, కాకర్ల అలేఖ్య ఎంపికయ్యారని ఎంఈఓలు కె. సత్యనారాయణ, డివీడి ప్రసాదు పేర్కొన్నారు.

## ప్రతిభ అవార్డుకు ఆరుగురు విద్యార్థులు ఎంపిక



**నర్సీపట్నం, జూన్ 8, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం మండలంకు ప్రభుత్వం ప్రకటించిన ప్రతిభ అవార్డులకు తోట టీవీ చిరంజీవి కార్తికేయ. భాష్యం స్కూలు. పేరూరి హర్షవర్ధన్ జడ్పీ హైస్కూల్. పోతల కేశవ ప్రియ శ్రీ చైతన్య. పాడి ప్రశాంతి. విద్యాంజలి. మిర్యాల నవ్యశ్రీ శ్రీ చైతన్య స్కూల్ లో చదివిన ఆరుగురు విద్యార్థులు ఎంపిక అయినట్లు నర్సీపట్నం ఎంఈఓ జీడిపల్లి తలుపులు తెలిపారు. వీరందరికీ అనకాపల్లిలో రింగ్ రోడ్ గల పెంటకోట కన్వెన్షన్ హాలు నందు అవార్డులు ఇస్తారని అవార్డుకు ఎంపికైన స్టూడెంట్స్ ప్రొఫైల్ నింపి తీసుకురావాలని ఎంఈఓ తలుపులు తెలిపారు.

## రాజధాని మహిళలను కించపరిచిన వారిపై చర్యలు తీసుకోండి

### మండల మహిళా అధ్యక్షురాలు పోలీసులకు ఫిర్యాదు



**పరవాడ, జూన్ 8, మేజర్‌న్యూస్:** రాజధాని మహిళలను కించపరిచే విధంగా మాట్లాడిన విలేకరులపై కఠిన చర్యలు తీసుకోవాలని అంటూ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు పైల వరలక్ష్మి ఆదివారం పోలీస్ స్టేషన్లో సిఐ మల్లికార్జునరావుకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వరలక్ష్మి మాట్లాడుతూ సాక్షి మీడియా ప్రతినిధులు కృష్ణంరాజు ,కొమ్మనేని శ్రీనివాసరావులు రాజధాని ప్రాంతం లో సెక్స్ వర్కర్లు ఎక్కువగా ఉన్నారని తప్పుడు మాటలు మాట్లాడుతూ రాజధాని మహిళలు ను అగౌరవపరుస్తూ మాట్లాడిన దానిపై తమంత బాధపడ్డామని అంటూ మహిళల పట్ల చిన్నచూపు చూస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తాము పోలీసులకు ఫిర్యాదు చేశామని తెలిపారు ఈ కార్యక్రమంలో పలువురు టిడిపిమహిళా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘ నూతన పాలక వర్గం ఎంపిక



**అనకాపల్లి, జూన్ 8, మేజర్‌న్యూస్:** స్థానిక గవరపాలెంలో కొలువైన శ్రీ కామాక్షి దేవి ఆలయం కళ్యాణ మండపంలో అనకాపల్లి విశ్వబ్రాహ్మణ సంఘం సర్వ సభ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశంలో అనకాపల్లి పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘ నూతన పాలక వర్గం సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకుని ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా నిర్వహించారు. పట్టణ నూతన అధ్యక్షులుగా పొన్నాడ వెంకట సత్య నర్సింహఆచారి(పెదబాబు), ప్రధాన కార్యదర్శిగా యండపల్లి మోహన్ బ్రహ్మాజీ, కోశాధికారిగా కిల్లాడ శ్రీనివాసరావు, వీరితోపాటు సంఘ గౌరవ అధ్యక్షులుగా బెన్నాబత్తుల వెంకటరావు, కోసూరి మన్మధరావు, కొమ్మోజు రామకృష్ణ, కాకినాడ శ్రీను వీరితోపాటు 25 మంది కార్యవర్గ సభ్యులతో సంఘం ముఖ్య అతిథి, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘ మాజీ ప్రధాన కార్యదర్శి, గోడి నర్సిసింహాఆచారి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు పెదబాబు మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి సహాయ సహకారాలు పూర్తిగా అందిస్తానని, సంఘ సభ్యులు సమస్యలు కూడా పరిష్కరిస్తానని ఆయన తెలియజేశారు. ప్రతి ఏడాది వలె ఈ ఏడాది కూడా అమ్మవారి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తామని ఆయన తెలియజేశారు. అనంతరం నూతనంగా ఎంపికైన పాలకవర్గ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర, రాష్ట్ర బంగారు వర్తక సంఘం అధ్యక్షులు కొణతాల రాజేంద్ర, మాజీ కార్పొరేటర్ బోదులపాటి ఉమామహేశ్వరరావు, పట్టణ స్వర్ణకారుల సంఘం అధ్యక్షులు వెదురుపర్తి సుందరయ్య (బాబి), పట్టణ కార్పెంటర్స్ సంఘం అధ్యక్షులు కోరుకొండ వెంకట్రావు, పట్టణ మాజీ విశ్వబ్రాహ్మణ కార్యదర్శి కొమ్మోజు గోవిందరాజు, లక్కోజు ఆదినారాయణ, ముత్తుర్తి ఉమామహేశ్వరరావు, పట్నాల జగదీశ్వరరావు, లీగల్ అడ్వైజర్ చేబ్రోలు శ్రీరామ చంద్ర మూర్తి, పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వైయస్ జగన్ రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలి

### - ఆడారి మంజు



**మునగపాక, జూన్ 8, మేజర్‌న్యూస్:** రాష్ట్ర రాజధానిపై దుష్ప్రచార దాడి చేసినందుకు, మహిళల సేలహాసనం చేసినందుకు, అమరావతిలో అధికంగా ఉన్న బీసీలు ఎస్సీలను అవమానించినందుకు, కుంభకోణాల నుంచి ప్రజాదృష్టి మళ్లించేందుకు దిగజారుడు రాజకీయాలు చేస్తున్న మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలకు క్షమాపణ చెప్పాలని అనకాపల్లి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారు మంజు డిమాండ్ చేశారు, వీటిపై వైయస్ జగన్ పై కేసు నమోదు చేయాలని మునగ పాక పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ రామకృష్ణకు జిల్లా తెలుగు మహిళ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు, ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు మహిళ నాయకురాలు కడియం అనురాధ, రేబాక మాలతి,పెంటకోట స్వాతి, రాజన్న నారాయణమ్మ,శాంతి,దేవి, తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి ప్రాంత మహిళలపై దిగజారుడు వ్యాఖ్యలు సరికాదు



**పాలకొండ, జూన్ 8, మేజర్ న్యూస్:** రాష్ట్ర భవిష్యత్తు కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు నిర్మిస్తున్న ప్రజారాజ్యాన్ని అమరావతి రాజధాని మహిళలను కించపరచటం, మహిళలు పైన ఉపయోగించిన పదజాలం పట్ల మేము తీవ్రంగా ఖండిస్తున్నామని పాలకొండ ఏఎంసీ డ్కెరెక్టర్లు కొప్పర సుభాషిణి, యామల రత్నకుమారి తెలిపారు. అమరావతి మహిళల పట్ల నీచంగా సాక్షి టీవీలో మాట్లాడిన కృష్ణంరాజుని, కొమ్మినేని శ్రీనివాసరావు, సాక్షి టీవీపైన తక్షణమే వీరిపై తగు చర్యలు తీసుకొని, కేసు నమోదు చేయాలని పాలకొండ పోలీసు స్టేషన్ హౌస్ ఆఫీసర్‌కి ఆదివారం ఫిర్యాదు చేశారు. అమరావతిపై సాక్షి టీవీలో ప్రసారమైన, సాక్షి టీవీ జర్నలిస్టుల వ్యాఖ్యలు ఆంధ్రప్రదేశ్ మహిళల గౌరవాన్ని కించపరిచేలా ఉన్నాయి. వైసీపీ నేతలు చెప్పినట్లుగా, సాక్షి మీడియా నడుస్తున్నదని మేము భావిస్తున్నాము. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి కోసం ఉద్యమం చేసిన మహిళలు ఆత్మాభిమానం మీద, అమరావతి మీద విద్వేషంతో సాక్షి చేస్తున్న విష ప్రచారం.. వైసీపీ దిగజారుడుతనానికి పరాకాష్టగా ఉందని, మహిళలపై సాక్షి డిబేట్‌లో జర్నలిస్టుల ముసుగులో ఉన్న సంస్కారహీనులు, సాక్షి టీవీలో మాట్లాడిన కృష్ణంరాజుని, కొమ్మినేని శ్రీనివాసరావుఈ తప్పుడు వ్యాఖ్యలు చేశారు. ఇది ముమ్మాటికీ రాష్ట్ర మహిళల వ్యక్తిత్వంపై దాడే అని, దేవతల రాజధాని అమరావతిని వేశ్యల రాజధాని అంటూ మహిళలను కించపరుస్తూ, జుగుప్సాకరంగా మాట్లాడుతున్న వైసీపీ ఉన్మాదులు తక్షణమే బుద్ధి మార్చుకోవాలి. మహిళలకు క్షమాపణలు చెప్పాలి. అమరావతి మహిళా ఉద్యమ నేతలను వేశ్యలు అని అంటున్న సాక్షి జర్నలిస్టులపైన చర్యలు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మాజీ టౌన్ పార్టీ అధ్యక్షుడు మరియు మాజీ 17 వార్డు కౌన్సిలర్ గుమ్మడి సింహాద్రి, రాష్ట్ర తూర్పు కాపు డైరెక్టర్ మరియు మండల పార్టీ అధ్యక్షుడు గండి రామినాయుడు అలాగే మహిళా కార్యకర్త పి సూరిడమ్మ, దండాసి జయమ్మ, దార ఆదిలక్ష్మి, గుజ్జల సుశీలమ్మ, ఆర్ మంజుల తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి మహిళలు పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై ఫిర్యాదు



**రావికమతం, జూన్ 8, మేజర్‌న్యూస్:** అమరావతిలో మహిళపై అనుచుతు వ్యాఖ్యలు చేసిన సాక్షి మీడియా ఛానల్ జర్నలిస్టులపై చర్యలు తీసుకోవాలని చోడవరం నియోజకవర్గం తెలుగు మహిళా కోట నీలవేణి ఆదివారం కొత్తకోట పోలీసులకు ఫిర్యాదు చేశారు. సాక్షి మీడియా ఛానల్ లో లైవ్ డిబేట్ కార్యక్రమంలో జర్నలిస్టు కృష్ణంరాజు అమరావతిలో మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందన్నారు. దీనికి సంబంధించిన జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు , పరోక్షంగా వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆమె లిఖితపూర్వకమైన ఫిర్యాదు చేశారు. దీనిని చోడవరం ఎమ్మెల్యే కేఎస్ఎన్ రాజు ఆధ్వర్యంలో మహిళలు కొత్తకోట ఎస్ఐ ఎం శ్రీనివాస్ కు అందజేశారు.

## షైనింగ్ స్టార్ అవార్డులు కు ఎంపికైన విద్యార్థులు వ్యక్తిగత ప్రొఫైల్ అందజేయాలి

**రావికమతం, జూన్ 8, మేజర్‌న్యూస్:** మండలంలో ఇ ఏడాది 10 వ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు పొంది షైనింగ్ స్టార్ అవార్డుకు ఎంపికైన వారు వ్యక్తిగత ప్రొఫైల్ ను అవార్డు వేదిక వద్ద అందజేయలని ఎంఈఓ తలుపులు ఆదివారం తెలిపారు. ఈనెల 9న అనకాపల్లి పెంటకోట కన్వెన్షన్ హాల్లో అవార్డు ఫంక్షన్ నిర్వహించనున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి అవార్డుకి ఎంపికైన విద్యార్థులు తరలి వెళ్లాలని ఆయన కోరారు.



## అవార్డ్ గ్రహీతకు సత్కారం



**బొబ్బిలి, జూన్ 08: మేజర్ న్యూస్:** గుండె సంబంధిత వ్యాధులకు అత్యుత్తమ వైద్య చికిత్స,సేవలు అందిస్తుస్తున్న ఈ ప్రాంత వైద్యులు ప్రముఖ గుండె వ్యాధి నిపుణులు డాక్టర్ గుల్ల సూర్య ప్రకాష్ ను చైతన్య మెడికల్ సెంటర్ నందు కారుణ్య ఫౌండేషన్ చైర్మన్ జె సి రాజు,చీఫ్ ఆర్గనైజర్ డేవిడ్ జె విక్టర్ లు ఆదివారం ఘనంగా సత్కరించారు.ఇటీవల గోల్డెన్ స్పేరోస్ ఆధ్వర్యంలో ప్రసార భారతి ఐ &బి మంత్రిత్వ శాఖ,భారత ప్రభుత్వం న్యూ ఢిల్లీ విసనరీ ఇండియన్స్ అవార్డ్స్ లో భాగంగా రియల్ లైఫ్ హీరోస్ పురస్కారాన్ని డాక్టర్ గుల్ల సూర్య ప్రకాష్ కు న్యూ ఢిల్లీ లో ప్రముఖ బాలిహూడ్ నటి పూనమ్ దిలాన్ చేతులు మీదుగా అందుకున్నారు. ఈ నేపద్యాన్ని పురస్కరించుకొని ఆదివారం కారుణ్య ఫౌండేషన్ ఆయనను దుస్సాలువాతో సత్కరించి అభినందనలు తెలియచేసారు. మరిన్ని వైద్య సేవలు ప్రజలకు అందించి మరెన్నో పురస్కారాలు అందుకోవాలని వారు ఆకాంక్షించారు.

## యోగా కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ సిటిజన్స్



**బొబ్బిలి, జూన్ 08: మేజర్ న్యూస్:** బొబ్బిలి మండలంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయం మీటింగ్ హాల్ నందు సీనియర్ సిటిజన్స్ కి యోగా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని ఎంపిడిఓ పి రవికుమార్ తెలిపారు. సదరు కార్యక్రమమునకు స్థానిక ఆర్డిఓ రామ్మోహనరావు,డి ఎల్ డి ఓ, నాలుగు మండలాలు ఎంపీడీవోలు సిబ్బంది పాల్గొన్నారు. యోగా గురువుగారైన ఎం ఈశ్వర వరప్రసాద్, ఆయుష్ డాక్టర్ హెూమియో డాక్టర్ హాజరైనారు అదేవిధంగా ఆయుర్వేదం హెూమియో మందులు తో మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగినది.

## నేడు తపాలా భీమా ఏజెంట్లకు ఇంటర్వ్యూలు

**అనకాపల్లి ప్రతినిధి, జూన్ 8, మేజర్‌న్యూస్:** పోస్టల్ డివిజన్ పరిధిలో ,తపాలా జీవిత బీమా, గ్రామీణ తపాలా జీవిత బీమా పాలసీలు చేయించేందుకు ,కొత్తగా ఏజెంట్ల నియామకం కోసం (నేడు)సోమవారం నుంచి ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు డివిజన్ అసిస్టెంట్ పోస్టల్ సూపర్డెంట్ సంజయ్ కుమార్ పాండా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పోస్టల్ ఏజెంట్ గా నియమితులయ్యేందుకు కనీస విద్యార్హత పదవ తరగతి పాసై ఉండాలని, అభ్యర్థులు 18 నుంచి 65 ఏళ్లలోపు వయసు ఉన్న నిరుద్యోగులు, స్వయం ఉపాధి పొందుతున్న వారు, పూర్వ బీమా ఏజెంట్లు ,ఏదైనా బీమా సంస్థలో పనిచేసిన వారు ,విశ్రాంత ఉపాధ్యాయులు, అంగన్వాడీ వర్కర్లు, మహిళా సంఘాల ప్రతినిధులు, మాజీ సైనికో ఉద్యోగులు, ఆసక్తి కలిగిన వారు, ఎవరైనా బీమా ఏజెంట్లుగా చేరడానికి అర్హులని తెలిపారు. ఆసక్తి గలవారు పూర్తి చేసిన దరఖాస్తు, ఒరిజినల్ సర్టిఫికెట్స్, బయోడేటా తో ఈనెల 9 వ తేదీ సోమవారం నుంచి అనకాపల్లి పోస్టల్ డివిజన్ ప్రధాన కార్యాలయంలో ,ఉదయం 10 గంటల నుంచి జరగనున్న ఇంటర్వ్యూలకు హాజరు కావాలన్నారు. ఎంపికైన వారిని ప్రాథమికంగా 12 నెలల కాల పరిమితికి బీమా ఏజెంట్గా నియమిస్తూ, ఐడి కార్డు ,ఏజెంట్ కోడ్ తో లైసెన్సు జారీ చేస్తారు. అలాగే కొత్తగా నియమితులైన ఏజెంట్లకు, మూడు రోజుల శిక్షణను ఇస్తారు. నియమించబడిన అభ్యర్థులు ఐదువేల సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించాలి. ఆ డబ్బుకు సరిపడా ఎంఎస్సీ బాండ్ను ఏజెంట్ పేరున జారీ చేస్తామని సంజయ్ కుమార్ పాండా తెలిపారు. వివరాలకు వై బి పలాసరావు పి ఎల్ ఐ డెవలప్మెంట్ ఆఫీసర్ ,పోస్టల్ సూపర్డెంట్ ఆఫీస్ ,అనకాపల్లి, ఫోన్ నెంబర్ 9494046236,9014641841 వారిని, సంప్రదించవలసిందిగా కోరారు.

## మాన్యువల్ కౌన్సిలింగ్ పై హామీ ఇచ్చి అమలు చేయకపోవడం దారుణం: రాజు




**రామభద్రపురం, జూన్ 8 మేజర్ న్యూస్:** ఎస్జీటీలకు మొదటి నుంచి మ్యాన్యువల్ కౌన్సిలింగ్ నిర్వహిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చి దానికి కట్టుబడకుండా వెబ్ కౌన్సిలింగ్ నిర్వహిం చడం ఎంతవరకు సమంజసమని ఏపీటీఎఫ్ రాష్ట్ర అకడమిక్ కన్వీనర్ జే సి. రాజు ప్రశ్నించారు. మండల కేంద్రంలో ఆదివారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు మాన్యువల్ కౌన్సిలింగ్ నిర్వహిస్తే ప్రభుత్వానికి వచ్చిన ఇబ్బంది ఏంటని ప్రశ్నించారు. అన్ని సంఘాలు మాన్యువల్ కౌన్సిలింగ్ నిర్వహించాలని మొదటి నుంచి కోరుత ఎన్నామని అయినప్పటికీ ప్రభుత్వంతీసుకున్న నిర్ణయం విడ్డూరంగా ఉందని అన్నారు. ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వల్ల వందల మంది ఎస్టీటీలు రోడ్లు మీదకు వచ్చి డీఈవో కార్యాలయాన్ని ముట్టడి చేస్తూ ఆందోళన చేస్తున్నారని తెలిపారు. ఇచ్చిన హామీ నిలబెట్టుకోకపోవడం అధికారుల అసమర్థతకు కారణమని, ఇప్పటికైనా ప్రభుత్వం మాన్యువల్ కౌన్సిలిం గ్ కు షెడ్యూల్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి మోసపూరిత చర్యల వలన విద్యాశాఖాధికారులు ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకువస్తున్నారని ఇటువంటి చర్యలను ఏపీటీఎఫ్ తి వ్రంగా వ్యతిరేకిస్తుందని తెలిపారు. అలాగే ముందు నిర్వహించిన వెబ్ కౌన్సిలింగ్లో చోటు చేసుకున్న అసంబద్ధాలను విద్యాశాఖ తక్షణమే సరిచేయాలని కోరారు. ఈ సమావేశంలో ఏపీటీఎఫ్ నాయకులు బంకురు జోగినాయుడు, ప్రవీణ్కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్కోట మోడల్ స్కూల్లో 6,7,8, 9 తరగతుల్లో మిగులు సీట్లకు దరఖాస్తులు ఆహ్వానం

**లక్కవరపుకోట, జూన్ 8, మేజర్ న్యూస్:**మండలంలోని ఎల్కోట మేజర్ పంచాయతీ లో గల ప్రభుత్వ ఆదర్శ పాఠశాల మోడల్ స్కూల్లో 2025 -26 ఆర్థిక సంవత్సరానికి గాను6 7 8 9 తరగతుల్లో మిగిలిన వున్నా సీట్లకు దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ప్రకాష్ తెలిపారు ఈ నెల 5 నుంచి 20వ తేదీ వరకు దరఖాస్తులు ఆన్లైన్ లో చేసుకోవాలని ఈ నెల 24 న పరీక్ష పెట్టి మెరిట్ లిస్ట్ 25 న పెడతాము అన్నారు సెలెక్ట్ అయిన వారి సర్టిఫికెట్ వెరిఫికేషన్ 26 న నిర్వహించడం జరుగుతుంది అన్నారు ఆసక్తి వున్నా వాళ్ళు జూన్ 20 లోపు దరఖాస్తు చేసుకోవాలి అని సూచించారు.

## సమస్యలను ప్రజలు టోల్ ఫ్రీ నెంబర్ 1100 ద్వారా నమోదు చేసుకోవచ్చు

### జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్



**అనకాపల్లి ప్రతినిధి, జూన్ 8, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక సంబంధించి ఫిర్యాదులను నేరుగా గానీ, టోల్ ఫ్రీ నెంబర్ 1100 కు ఫోన్ చేసి ఫిర్యాదుల నమోదు చేయించుకోవచ్చని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇచ్చిన ఫిర్యా దులకు సంబంధించిన స్థితిని తెలుసుకునేందుకు మరియు సమాచారం తెలుసుకొనుటకు టోల్ ఫ్రీ నెంబర్ 1100 కు ఫోన్ చేసి తెలుసుకోవాలన్నారు. అనకాపల్లి కలెక్టర్ కార్యాలయంలో మరియు అనకాపల్లి, నర్సీపట్నం ఆర్డీఓ కార్యాలయాలలో, అన్ని మండలాల్లోను ప్రజా సమస్యల పరిష్కార వేదిక సోమవారం యధావిధిగా కొనసాగుతాయని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.